VISALAANDHRA VIJAYAWADA Phone No. 370

రిజిస్టర్డ్ నెం. 6097. 8 పేజీలు : రెండణాలు

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: ఆదివారం; ఏప్రిల్ 11; 1954 ★ సంచిక 7

అమెరికా-పాకిస్తాన్ సైనిక ఒడంబడికపై పెప్సు శాసనసభలో తీర్మానం

పాటియాలా, ఏప్రిల్ 10

అమెరికా - పాకిస్తాన్ సైనిక ఒడంబడికి ఆసియాలో శాంతికి ఖింగకరమంటూ, దానిని ప్రతిఘటించాలని కోరుతూ ఒక కాంగ్రెసు సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని నేడు పెప్సు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అమెరికాలో ఆర్థిక సంక్షోభం

50 లక్షలమంది నిరుద్యోగులు

చికాగో, ఏప్రిల్ 9

అమెరికా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొనివుంటుందనీ, 50 లక్షలమంది కార్మికులు ఇప్పుడు నిరుద్యోగులుగా వున్నారనీ, వాల్టర్ రూథర్ అనే కార్మికనాయకుడు తెలియజేశాడు.

కోటీశ్వరులక్షణాలు ఒకటి చూస్తూంటే అధమస్థాయి వహించుతున్నదనీ, వారిస్థానం ఇంగ్లీషువారు పట్టనున్నారనీ ఇతడన్నాడు.

ఫ్రెంచిఇండియా విముక్తికి అన్ని రాజకీయపార్టీల ఐక్యత అవసరం

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుబ్బయ్య హెచ్చరిక

ప్రస్తుత సత్యాగ్రహం త్వరలో ప్రజోద్యమంగా మారుతుందని వివరణ

కవలూరు, ఏప్రిల్ 9

ఉమ్మడి శత్రువుపై పోరాడటానికి సోషలిస్టులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు కలవడంపైనే ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమ విజయం ఆధారపడి ఉందని, కమ్యూనిస్టు నాయకుడు శ్రీసుబ్బయ్యగారు నేడు చెప్పారు. అన్నిపార్టీలూ, ప్రజలూ ముందుకువచ్చి సాధ్యమైనంత సహాయం చేయాలని కోరారు.

శ్రీసుబ్బయ్యగారు నేటిసాయంత్రం కడలూరు వచ్చారు. పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రస్తుతానికి సత్యాగ్రహం చేయడానికై వలంటీర్ల జట్లు పుదుచ్చేరికి పంపబడుతున్నవని కొంత కాలంలో ఇది ప్రజా ఉద్యమంగా పరిణతి చెందుతుందని అన్నారు. వలంటీర్లందరూ పుదుచ్చేరికి, పరిచర ఫ్రెంచి స్థావరాలకు చెందినవారని చెప్పారు. ఫ్రెంచి స్థావరాల పూర్తి విముక్తికి ఉద్యమ బలమెక్కువే గ్యారంటీ అన్నారు. ఉద్యమ ప్రాధాన్యతదృష్ట్యా అది ప్రజా ఉద్యమంగా రూపొందే అవకాశందృష్ట్యా, అన్ని పార్టీలు, ప్రజలూ ముందుకువచ్చి అన్ని విధాలా సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుబ్బయ్యగారు తర్వాత కొట్టుకుప్పం వెళ్ళారు. అక్కడనుంచే ఆయన విముక్తి ఉద్యమం నడుపుతున్నారు.

పుదుచ్చేరిలో నేడు దూస్తే వీథులో తిరిగి సత్యాగ్రహం జరిగింది. భారతజాతీయ పతాకాలు పట్టుకునినడుస్తున్న ఆరుగురు వలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు. వీరు మహాత్మా గాంధీ రోడ్డు నుంచి బయలుదేరి రెండు ఫర్లాంగులు వెళ్ళేసరికే, సాయుధ పోలీసులు అడ్డుతగలి అరెస్టుచేశారు.

"ఉద్యమం ఉధృత మవుతుంది. ప్రస్తుత మందగతి తుఫాను వచ్చేముందుండే ప్రశాంతత మాత్రమే" అని ప్రముఖుడొకరన్నారు. నిన్న అరెస్టు చేసిన 60 మంది వాలంటీర్లను నేడు విడుదలచేశారు.

ఫ్రెంచి ఇండియా కేంద్ర విలీనీకరణ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సెల్లాన్ నాయకర్ నేడొక ప్రకటనచేస్తూ, ఫ్రెంచి స్థావరాల ప్రజలు ఐక్యమై స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచాలని కోరారు. "ప్రతి గ్రామంలోను ప్రజలు కార్యాచరణసంఘాలను స్థాపించి ఉక్కు శిక్షణతో పనిచేయాలి. మీ ఐక్యశక్తి చాలి" మున్నగు నినాదాలు చేసుకుంటూ, వీరు నగర వీధులలో ఊరేగారు. ప్రదర్శకుల తరఫున ముగ్గురు ఫ్రెంచి కాన్సల్‌ను కలుసుకున్నారు. ఫ్రెంచి ఇండియా స్థావరాల సమస్యపై ప్రదర్శకుల అభిప్రాయాన్ని తాను ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియజేయగలనని కాన్సల్ చెప్పారు.

కామరాజ్ నాడార్ మంత్రివర్గం

తమిళ సంవత్సరాదినాడు ప్రమాణ స్వీకారం

మద్రాసు, ఏప్రిల్ 9

తన మంత్రివర్గం తమిళ సంవత్సరాది ఏప్రిల్ 13 న అధికారం స్వీకరిస్తుందని మద్రాసు కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడు శ్రీ కామరాజనాడార్ నేడు తెలియజేశారు.

మంత్రివర్గ నిర్మాణసందర్భంలో తాను ప్రస్తుత ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకుంటానన్నారు.

తమిళ కాంగ్రెసు వర్కింగ్ కమిటీని ఏప్రిల్ 18 న సమావేశ పరుస్తున్నట్లు శ్రీ నాడార్ తెలియజేశారు. ఆ సమావేశంలో నూతన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకు తేదీ నిర్ణయించబడుతుందన్నారు.

మంత్రివర్గ సభ్యులపేర్లపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చలకోసం ఏప్రిల్ 12 న శ్రీనాడార్ ఢిల్లీ వెడుతారని తెలుస్తున్నది.

కరైకల్‌లో అరెస్టులు

కరైకల్, ఏప్రిల్ 9

ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి విలీనీకరణ అనుకూల ప్రదర్శనలు జరిపినందుకు 18 మందిని నేటి సాయింత్రం ఇక్కడ అరెస్టు చేశారు. ఈ వలంటీర్లు కరైకాల్ జాతీయ కాంగ్రెసుకు, ద్రవిడ అభ్యుదయ ఫెడరేషనుకు చెందినవారు.

వీరివద్దనుంచి పోలీసులు జాతీయ పతాకాలను లాగివేశారని, తర్వాత వారిని కొట్టారని తెలుస్తున్నది.

మద్రాసులో ఫ్రెంచి కాన్సులేట్ ఎదుట ప్రదర్శనం

మద్రాసు, ఏప్రిల్ 9

మద్రాసులో ఫ్రెంచి కాన్సుల్ భవనం ముందు, ఫ్రెంచి వాణిజ్య ప్రతినిధి కార్యాలయం ముందు నేడు ఐక్య ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సభ్యులు ప్రదర్శనం జరిపారు.

"ఫ్రెంచి సామ్రాజ్యవాదం నశించాలి" మున్నగు నినాదాలు చేసుకుంటూ, వీరు నగర వీధులలో ఊరేగారు. ప్రదర్శకుల తరఫున ముగ్గురు ఫ్రెంచి కాన్సల్‌ను కలుసుకున్నారు. ఫ్రెంచి ఇండియా స్థావరాల సమస్యపై ప్రదర్శకుల అభిప్రాయాన్ని తాను ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియజేయగలనని కాన్సల్ చెప్పారు.

సోవియట్ సాంకేతిక సహాయం

స్వీకరించేవిషయం ఇంకా ఆలోచనలోనేఉన్నదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఇటీవల జరిగిన ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఇండియాకు సాంకేతిక సహాయం చేయగలమని సోవియట్ ప్రతినిధిచేసిన ప్రతిపాదనను గురించి భారత ప్రభుత్వం ఏమిచేసిందని నేడు ప్రజాసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ బజేశ్వరప్రసాద్ ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు ఆర్థికమంత్రి దేశముఖ్ సమాధానమిస్తూ ఇంకా అది భారత ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నదని తెలియజేశారు.

ఇందులాల్ యాగ్నిక్ ఆరోగ్య పరిస్థితి

ఆందోళనకరంగా ఉన్నట్లు వార్త

మీరట్, ఏప్రిల్ 10

అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ ఇందులాల్ యాగ్నిక్ లివర్ జబ్బుతో బాధపడుతున్నారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఇక్కడకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

యూరప్‌కు డల్లెస్ పయనం

ఇండోచైనా విషయమై సంప్రదింపులకు

పారిస్, ఏప్రిల్ 9

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ వాషింగ్‌టన్‌నుండి రేపు బయలుదేరి లండన్ వెళతాడు. అక్కడనుండి మంగళవారం పారిస్ వెళతాడు. అదేరోజు తిరిగి వాషింగ్‌టన్ బయలుదేరి వెళతాడు.

డల్లెస్ ఎక్కువకాలం లండన్‌లో వుంటాడని పారిస్‌లో కొద్దిగంటలు మాత్రమే వుంటాడని తెలుస్తోంది.

చైనాను ఇండోచైనా యుద్ధ సమస్యలో చొప్పించి దానిపై 'ఐక్య కార్యాచరణ'కై డల్లెస్ ప్రయత్నించాడట. నవచైనాను ఈ విషయమై హెచ్చరించాలని డల్లెస్ ప్రతిపాదించిన విషయం పాఠకులకు విదితమే.

మద్యనిషేధం రద్దుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యతిరేకత

విజయవాడ, ఏప్రిల్ 9

ఇటీవల అఖిలభారత కాంగ్రెసు కార్యకర్తలవారు మద్యనిషేధ సమస్యపై చేసిన తీర్మానానికి హర్షామోదాలు తెలుపుతూఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం వారు నేడొక తీర్మానం చేశారు. ఆర్థిక కారణాలు కాని మరేకారణాలనుకాని చూసి మద్యనిషేధాన్ని రద్దుచేయరాదని వారాతీర్మానంలో పేర్కొన్నారు. మద్యనిషేధంవల్ల పేదల ఆర్థిక పరిస్థితి బాగుపడిందనికూడా పేర్కొన్నారు.

మద్యనిషేధ సమస్యను కేవల రాజకీయ సమస్యగా మాత్రమే కాకుండా దానొక సాంఘిక, ఆర్థిక, నైతిక సమస్యగానూడ చూడాలని, చెప్పుతూ రాష్ట్రంలోని కాంగ్రెసు వాదులంతా మద్యనిషేధ సాఫల్యానికి పాటుపడాలని తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఫ్రెంచి పోర్చుగీసు స్థావరాలలో లేచిన విలీనోద్యమానికి స్వాగతం ఇస్తూ మరోతీర్మానం చేశారు.

డల్లెస్‌ప్రకటనలు జెనీవా మహాసభకు సహాయకారి కాజాలవు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

అమెరికా కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ ఇటీవలచేసిన ప్రకటనలు జెనీవా మహాసభ విజయవంతం అవడానికి ఏ విధంగా నూ తోడ్పడజాలవు అని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ విమర్శించినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా ఆగ్నేయాసియాపై "మూక ఉమ్మడి ప్రతీకారం" తీర్చుకోవాలని, "సంయుక్త చర్య"లు జరపాలని డల్లెస్ అన్నమాటలను పేర్కొని నెహ్రూ యీ విమర్శ చేశారు.

"ఇండోచైనా యుద్ధంలో చైనావారు పాల్గొంటున్నారని, ఒక చైనా సేనాధిపతి వీట్మిన్ పక్షాన పని చేస్తున్నాడని డల్లెస్ ఆరోపిస్తున్నాడంటే అదేని దృష్టిలో అమెరికా కార్యక్షేత్రంగా కొనసాగడానికి తగిన తరుణం ఆసన్నమైందన్నమాట" అని నెహ్రూ అన్నారు.

ఉత్తర సరిహద్దు

ఒక సభ్యుడు చేసిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ జవాబిస్తూ భారత దేశానికి సంబంధించినంతవరకూ "నెక్ మోహన్ లైనే" మన ఉత్తరసరిహద్దు అన్నారు. ఆ లైనును సరిహద్దుగా మనం అంగీకరించాం దాన్నింతవరకు ఎవరూ కాదనలేదు" అని ఆయనే పేర్కొన్నారు.

భారతదేశానికివచ్చే విదేశీ నిపుణులను గురించి ఒక సభ్యుడు ప్రశ్నించగా కొన్ని కొన్ని సందర్భాలలో విదేశీ నిపుణుల అవసరం వుంటుందని, వారి సలహా మూలంగా బోలెడంత ఖర్చు తగ్గిన సందర్భాలు చాలా వున్నాయని నెహ్రూ అన్నారు. అయితే అసలు నిపుణుల అవసరం ఏమాత్రమూలేని వ్యవహారాలుకూడా కొన్ని ఉన్నాయని, ఉదాహరణకు సాంఘిక సేవా సంస్థలలో విదేశీ నిపుణుల సలహాలవల్ల సత్ఫలితాలేవీ కలగవని నెహ్రూ పేర్కొన్నారు. అందుకని విదేశీనిపుణులను ఉపయోగించడంలో ఇంగితాన్ని పాటించాలన్నారు.

తెలంగాణాలో అలజడులు లేవు

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 10

తెలంగాణా ప్రాంతంలో ఇటీవల కొద్దికాలంనుంచీ ఎట్టి అలజడులూ లేవని హైద్రాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ పత్రికా విలేఖరులకు నేడు తెలియజేశారు. కాని పైపెచ్చులేని ఆయుధాలను స్వాధీనపరుచుకునే కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఇటీవల నందు అంతర రాష్ట్రీయ బందిపోటు ముఠాలను పోలీసులు పట్టుకోగలిగారని కూడా తెలియజేశారు.

హైడ్రోజన్ బాంబుల తయారీకి తీవ్రవిరసన

అఖిల భారత శాంతి సంఘం తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

హైడ్రోజన్ బాంబును, ఇతర మారణాయుధాలను అదేపనిగా తయారుచేయడాన్ని నిరసిస్తూ అఖిలభారత శాంతి సంఘం నేడొక తీర్మానం చేసింది.

హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను ఆపివేయాలంటూ (ప్రధాని నెహ్రూ) పార్లమెంటులో చేసిన సూచనలను కూడా వీరు బలపరచారు.

సమావేశానికి డాక్టర్ కిచ్లూ అధ్యక్షత వహించారు. మేజర్ జనరల్ సోఖే, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, డాక్టర్ ఛోయిత్‌రామ్ గిద్వానీ వగైరాలు హాజరైనారు.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ మాట్లాడుతూ, హైడ్రోజన్‌బాంబు మానవజాతిపై పడలబడిన అనూహ్య శక్తి అన్నారు. మానవజాతి మనుగడ దృష్ట్యా, ప్రపంచ ప్రజలు ఐక్యమై హైడ్రోజన్ బాంబును మరణహోమానికి, సర్వనాశనానికి వినియోగించడలచిన శక్తులను అణచివేయాలన్నారు.

శ్రీ సోఖే మాట్లాడుతూ, హైడ్రోజన్ బాంబులవల్ల ప్రపంచంలో ఏర్పడే విపరీతాన్ని వివరించారు. అణుశక్తిని శాంతియుత నిర్మాణ కార్యాలకు వినియోగించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

పాక్ రాజ్యాంగ నిర్ణయసభ రద్దుకై ఆందోళన

తీవ్రతరం చేయాలని

కృషిక్ శ్రామికపార్టీ నిర్ణయం

ఢక్కా, ఏప్రిల్ 9

ప్రస్తుతపాకిస్తాన్ రాజ్యాంగ నిర్ణయ సభను రద్దుచేయడానికి ఉద్యమం కేవ దీయడానికి కృషిక్ శ్రామిక పార్టీ నేడు ఒక "కార్యాచరణ సమితి"ని ఏర్పరచింది.

కృషిక్ శ్రామిక్ పార్టీకి అధ్యక్షుడు తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ఫజ్లుల్ హక్.

కృషిక్ శ్రామిక్ పార్టీ కార్యవర్గం, ప్రస్తుత రాజ్యాంగ నిర్ణయసభలో తమకు విశ్వాసంలేదనీ, అది ప్రజలకు ప్రాతినిధ్యం వహించదనీ తెలియజేసింది. వయోజన వోటింగు ప్రాతిపదికపై కొత్త రాజ్యాంగ నిర్ణయసభను ఎన్నుకోవాలని, ప్రధాన సూత్రాల కమిటీ రిపోర్టు ననుసరించేపక్షాన రాజ్యాంగాన్ని దేనినైనా తూర్పుబెంగాల్ పై రుద్దితే సహించబోమనీ కార్యవర్గం హెచ్చరించింది.

ఆంధ్ర పొగాకు అమ్మకానికి అవకాశాలు

పరిశీలించాలని కేంద్రానికి ఆంధ్ర ప్రభుత్వ విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 10

ఆంధ్రలో నిలవవున్న పొగాకును విదేశాల్లో అమ్మడానికి తగినఅవకాశాలు కల్పించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడిక్కడ వెల్లడించారు.

తూర్పు యూరపు రష్యామున్నగు దేశాలకు వాణిజ్య ప్రతినిధులను పంపి పొగాకుఅమ్మకానికి గల అవకాశాలను పరిశీలించాలని, అలాగే బెల్లం, ఉల్లిపాయ, మిర్చి, వేరుసెనగలకు కూడా విదేశాల్లో మంచి గిరాకీ వుందని వీటి అమ్మకానికి కూడా ఏర్పాట్లు చేయాలని తాము కేంద్రాన్ని కోరినట్లు ఆయన పత్రికల వారికి చెప్పారు.

పంచాయితీ ఆఫీసర్ల సమావేశం

కర్నూలు, ఏప్రిల్ 10

రాష్ట్ర పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశాన్ని ఈనెల 14-15 తేదీలలో జరపాలని స్థానికస్వపరిపాలన మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు నిర్ణయించారు. (వి. వి.)

ప్రజాసభలో కాంగ్రెస్‌వారి నీచమైన ఎత్తుగడలు

కోరం లేకుండాచేసి కమ్యూనిస్టు సభ్యుని బిల్లు చర్చకు రాకుండా చేసిన వైనం

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

"సి" తరగతి రాష్ట్రాల చట్టాన్ని సవరించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బిరేన్‌దత్తు ప్రతిపాదించిన అనధికార బిల్లు కాంగ్రెసు సభ్యుల నీచపుటెత్తుగడల ఫలితంగా నేడు ప్రజాసభలో చర్చకు రాకుండా పోయింది.

త్రిపుర, మణిపూర్ మొదలుగాగల రాష్ట్రాల్లో బాధ్యతాయుత పరిపాలన ప్రవేశపెట్టడానికి చాలకాలంగా ప్రభుత్వం నిరాకరించుతోంది.

దానిపై త్రిపురనుండి ఎన్నుకోబడిన శ్రీ బిరేన్ దత్తు ఒక అనధికార బిల్లుకు నోటీసు ఇచ్చారు. దానిని ఈవేళ చర్చించడానికి ఆమోదించబడింది. కాని ఈబిల్లు చర్చకువస్తే కాంగ్రెస్ వారిబండారం కాస్తా ప్రపంచానికి బట్టబయలవుతుంది. త్రిపుర రాష్ట్రంలో కమ్యూనిస్టులు అత్యధికసంఖ్యలో ఎన్నుకోబడ్డ అక్కడ బాధ్యతాయుత పరిపాలనను నిరాకరించుతున్నట్లు స్పష్టమై కాంగ్రెసు ప్రభుత్వ నేతల "ప్రజాస్వామికం"లోని బూటకత్వం నగ్నరూపంలో వెల్లడికానుంది. అందువలన ఈ బిల్లు చర్చకు రాకుండా చేయడానికి కడకు నీచపుటెత్తులకు సహితం వారు దిగజారారు.

అంతకుముందున్న బిల్లుపై చర్చ ముగియగానే కాంగ్రెసు సభ్యులు ఒక్కొక్కరే సభను విడిచిపెట్టి వెళ్ళారు. సభలో కోరంలేదు. సభలో కోరం లేదనీ ఎన్నిసార్లు గంట కొట్టినా లాబీల్లోనుండి కాంగ్రెసు సభ్యులు తిరిగి రాలేదు. ఫలితంగా కోరంలేక స్పీకర్ సభను వాయిదా వేయవలసి వచ్చింది. ఈ విధంగా అసలు బిల్లు చర్చకు రాకుండా పోయింది.

వృద్ధ వివాహాల నిషేధం

ప్రజాసభలో అనధికార బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

వయస్సు మురిసిన పురుషులు యువతులను వివాహమాడటాన్ని నిషేధించేందుకు నేడుప్రజాసభలో శ్రీ దివాన్ చందశర్మ (కాంగ్రెసు - బొంబాయి) ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఆంధ్రా ట్రావెల్ సర్వీస్
ANDHRA TRAVEL SERVICE
(ఇండియా ప్రభుత్వము వారిచే ఆమోదింపబడినది)

మీ బర్మా ప్రయాణములకు కావలసిన విమాన, స్టీమరు, టిక్కెట్లు, పాస్‌పోర్టులు పిసాలు పొందుటకున్నూ, తత్సంబంధమైన పనులకు దయచేసి మాతో సంప్రదించ కోరుచున్నాము.

ప్రో: కె. సుబ్బారావు

మా రిజిష్టర్డు కార్యాలయములు:

రంగూన్:— పోస్టు బాక్సు 745. టెలిగ్రాం:— "Gomathi" నెం. 37—35 వ వీధి రంగూన్.

కలకత్తా:— టెలిఫోన్: సిజి 5762 టెలిగ్రాం "Akashyatra" నెం. 7 హేస్టింగ్సు స్ట్రీట్ (రెండవ అంతస్తు) కలకత్తా - 1.

గమనిక: కలకత్తాలో మా పేరు చెప్పి మోసగించు బ్రోకర్లపట్ల జాగ్రత్త వహించ కోరుచున్నాము.

తీరు - తెన్నులు

నలుబదేండ్లకృషిద్వారా 'విజయ'లో విజయంగడించి ముక్కోటి తెలుగు ప్రజలు ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించుకున్నాక ప్రథమ ఉగాదిగా 'జయ' వచ్చింది. అంతవరదాగా రాష్ట్రావతరణకు అడ్డుపుల్లలువేసిన ఈ ప్రముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారు ఉగాది సందేశమిస్తూ, గాలిలో ఎగిరిపోయిన చేలాలను కృష్ణార్పణమన్నట్లుగా యిలా సగర్వంగా చెప్పుకున్నారు :

"ఈ కొత్తరాష్ట్రం ప్రజాస్వామ్య మార్గాన ఎలా నడుస్తుందా ?"-అనగా ఆంధ్ర ప్రజలచే ఓడించబడిన కాంగ్రెసుపార్టీ ఎలా గడ్డె నెక్కగలుగుతుందా ? - అని కొందమంది - అనగా కాంగ్రెసు గోత్రీకులు - భయసందేహాలను వెల్లడించారట. ఇపుడలాంటి భయంబు పోయి అందరూ

"పరిపాలనా సాంప్రదాయమున్న మిగతా రాష్ట్రాలకన్న ఈ ఆరునెలల పసికందు ఎక్కువ చైతన్యవంతంగా వుందని విస్తుపోతున్నారు. మన ప్రజా చైతన్యమే యీ పురోగమనానికి కారణం"అని తామూ, తమ ప్రభుత్వమూ పెడుతున్న ఆటంకాలను తిప్పికొడుతున్న ఆంధ్రప్రజానీకాన్ని కీర్తించకతప్పలేదు.

ఐతే యిది ఉపముఖ్య మంత్రిగారు ప్రజానీకానికి బుద్ధి పూర్వకంగా చేసిన మెప్పుకోలు కాదను కోండి. తామూ, తమ ప్రభుత్వమూ పెడుతున్న ఆటంకాలను ఓడించుతూ ప్రజలుసాధించుకున్న విజయాలను గురించి ఏకరవు పెట్టాక ఉగాది సందేశంలో సంజీవరెడ్డిగారలా బయట పడ్డారు :

"కోట్లమంది తరతరాల నుంచి అనేక విధాల అనేక దైన్యాలను అనుభవించి, దుఃఖానికి ఆహుతి అవుతున్నారు. వారు కోరుతున్నది దైన్యాల మార్పు కాదు. మూల కారణాల నిర్మూలనను వారు కోరుతున్నారు."

ఎంత చక్కగా ప్రజల దుఃఖానికి మూలం తొలగించాలని విప్లవకారులు పలికెచెప్పారో అనిపొరపడేరుసుమండీ?

"ఆకారణాలకు ఫుట్టిల్లుమనమనస్సు. మనస్సును ప్రతి ఒక్కరూ శుద్ధిచేసుకుని జీవించాలి. అపుడు శాశ్వతంగా దైన్యం తొలగిపోతుంది" అని మిట్ట వేదాంతం సెలవిచ్చారు!

అంటే శ్రీవారి సిద్ధాంతం ప్రకారం ప్రజల కష్టాలకు, దుఃఖాలకు మూల కారణం మనస్సు. ప్రతి ఒకరు మనస్సును శుద్ధి చేసుకుంటే సరిపోతుంది. పదెకరాలు గల పేదల దానంగాపట్టిన మంత్రిగారిని ఆడిపోసుకోడం మానివేసి గుండెపై చేసుకోడానికి పెంటుభూమి లేని జనం తమ కర్మ యింతేనని సంతృప్తి పడితే భలే బాగుంటుంది సంజీవరెడ్డిగారికి! ఇందుకే శ్రీ శ్రీ

"పాలికాపు నుదుటి చెమట,
కూలివాని గుండె చెరువు
బిచ్చగాని కడుపు కరువు
మాయంటావా ! అంతా
మిథ్యంటావా !
నామద్దుల వేదాంతి"

♦ ♦ ♦

ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు 1946లో తాను మద్రాసు ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రారంభించిన ఫిర్కాఅభివృద్ధి స్కీములు గురించి పదేపదిగా చెప్పుకోడం పరిపాటి. ఉగాదినాడు ఆయన కమ్యూనిటీ ప్రాజెక్టులను ప్రారంభించుతూ తెనుకటి తమ స్కీముతో పోల్చిచూసుకుని సంతోషపడ్డారు. అమెరికన్లు పంపిన పుచ్చు గోధుమలు అమ్మగా వచ్చిన డబ్బుతో ప్రారంభించిన కమ్యూనిటీ ప్రాజెక్టులను 1946 నాటి ఫిర్కా అభివృద్ధి స్కీములు ముడిపెట్టడం అసహ్యస్వాంగాపుంటుందని ఆయనకు తోచలేదు. తోచదు. ఆయన భద్రులయినా ఆ ముసలాయనకు గుర్తుచేయరు.

"గాంధీజీకన్న స్వప్నం ఈ జాతీయ విస్తరణ కార్యక్రమంద్వారా యదార్థరూపం దాలుస్తుంది" అని కూడ ప్రకాశం పంతులుగారు ఉగాది సందేశంలో సెలవిచ్చారు. "కలలు కల్లలవుతాయనే" సంగతి అందరూ ఎరుగుదురు; యదార్థమవడం ఎరుగులేరు.

గాంధీజీ బ్రతికి వున్నంకాలం చేతి పరిశ్రమల నుద్ధరించాలని ఎల్లుపుడూ గోలపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేతిపరిశ్రమలను కప్పిపుచ్చి పోయాయి గాని, పద్యనిషేధ శాసనం పుణ్యమా అంటూ గ్రామసీమ తల్లకిపోలు దొంగసారా కాపు బట్టలు మాత్రం స్వతంత్రపరిక్రమగా అనేకచోట్ల తయారయాయి.

లక్షలు మింగే ఎక్సైజు శాఖ, కోట్లు దిగమింగే పోలీసుశాఖ ఉండగానే దొంగసారా బట్టీలు ఎలా పెరిగాయని అర్థంచేసుకోవలసిందే. లంచగొండితనం విపరీతంగా పెరిగిందనీ, ప్రతిగ్రామంలో ప్రత్యేక పోలీసుస్టేషన్ పెడితేగాని దొంగసారా కాపును అరికట్టలేమని అధికారులే అంగీకరించారని రామమూర్తి కమిటీ రిపోర్టు చెబుతూంది.

అనుభవం ఏమిరుజువు చేసినప్పటికీ, తాగుబోతు తందనాలకి మూలే కాళ్ళనే ప్రభుత్వం కట్టేటికి పూనుకోడం ఆశ్చర్యమే గదా! కాంగ్రెసు వారుంటే తీర్మానాలు తేరాదనీ, ఇతరులు భాషాప్రాతిపదికపై తీర్మానాన్ని ప్రతిపాదించితే బలపరచడం దేనికి అవడం ఏమి ప్రజాస్వామ్యం? కోట్లకొలది ప్రజల కోర్కెలను, జాతీయ సంపదలను సంబంధించిన విషయాలలో కాంగ్రెసువారందరు కోరుకూయుండడం ప్రమాదమా ? అని ఆలోచించే ఇంగితజ్ఞానం వర్కింగ్ కమిటీకి లేకుండా పోయింది.

"ఎడారిలో కూయుపోతే తల్లడిల్లి" దనీ, "కుంపటి లేకపోతే నిప్పుకణికా" దనీ భీష్మించిన ముసలమ్మ మాదిరిత్వం లాగావుంది కాంగ్రెసు నేతల ధోరణి.

పార్టీలో అగ్రనేతలు ముస్లింలీగు నాయకులుకూడా ఇలాగే అనుకున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు తాళం వేసి రాజ్యం సంపాదించామని నుత్తురుహం కారంతో ఆధారపడి ఎల్లకాలం ప్రజలను మభ్యపరచుగలమనుకున్నారు. ఈ గుడ్డాను వివిధ జాతుల ప్రజలపై బలవంతాన రుద్దాలని చూశారు. కాని తూర్పుబెంగాల్ ఎన్నికలు యిలాంటి నిరంకుశత్వం ఎంతో కాలం సాగదని రుజువుచేశాయి. ఒకపుడు ఏకైక పార్టీగా వున్న ముస్లింలీగ్ సోదిలోకి లేకుండా ఓడిపోయింది.

హిందీభాషను బలవంతంగా రుద్దాలనీ, భాషారాష్ట్రాల నిర్మాణాన్ని వ్యతిరేకించాలనీ కాంగ్రెసు హైకమాండు ప్రయత్నించితే భారత దేశంలో కాంగ్రెసుపార్టికి అదేగతిపడుతుంది. స్వయం పరిపాలన కలిగిన భాషారాష్ట్రాలతో భారతయూనియన్ వర్గాలనే జాతీయ వాంఛను వివిధజాతుల ప్రజలు సాధించి తీరుతారు. ఎవరూ ఆపలేరు.

ఆంధ్రరాష్ట్రాన్ని నందికొండ స్కీమునూ సాధించుకున్నట్లే సంజీవ రెడ్డిగారిలాంటి కాంగ్రెసు నాయకమ్మన్యుల ఆటంకాలను లెఖ్ఖ చేయకుండా ముక్కోటి తెలుగు ప్రజలు ఏకమై ఆంధ్ర జాతీయైక్యతను విశాలాంధ్ర నిర్మాణాన్నికూడ సాధించుకుంటారు.

— కిరో 5

అమెరికా సైనిక సహాయానికి సుహ్రావర్దీ పరతు

పాకిస్తాన్ తటస్థంగాఉండాలట

డక్కా, ఏప్రిల్ 8

మరో ప్రపంచయుద్ధం వచ్చినప్పుడు పాకిస్థాన్ తటస్థంగా ఉండగలిగితే, ఇప్పుడు అమెరికా సైనిక సహాయాన్ని స్వీకరించడంలో ప్రయోజనమేమీ లేదని అవామీ ముస్లింలీగ్ నాయకుడూ, తూర్పు బెంగాల్ ఐక్య సంఘటన నాయకవర్గంలో ఒకడూ అయిన హెచ్. ఎస్. సుహ్రావర్దీ ఈనేళ అన్నాడు.

అమెరికా సైనిక సహాయాన్ని స్వీకరించినంత మాత్రాన పాకిస్తాన్ మరో ప్రపంచ యుద్ధంలో చేరవలసిన అగత్యంలేదని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి హిల్‌డ్రెత్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అతనలా అన్నాడు.

అంతరంగిక రాజకీయాలపై హిల్‌డ్రెత్ వ్యాఖ్యకు నిరసన

తూర్పుబెంగాల్ ఎన్నికల ఫలితాల దృష్ట్యా పాక్ కేంద్రమంత్రివర్గంలో ఏమాంటి మార్పులు చేయవలసిన అవసరం లేదంటూ హిల్‌డ్రెత్ మొన్న చేసిన ప్రకటన గురించి చెబుతూ, "పాక్ ఆంతరంగిక రాజకీయాలపై ఇటువంటి వ్యాఖ్యానాల ఔచిత్యాన్ని నేను శంకిస్తున్నాన"ని సుహ్రావర్దీ అన్నాడు.

"తూర్పు బెంగాల్ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వసక్షయుయిన ముస్లింలీగ్ పట్ల అవిశ్వాస ప్రకటనే," అని అతనన్నాడు.

పాక్ రాజ్యాంగ నిర్ణయ సభ నిర్ణయం

ప్రాథమిక సూత్రాల పరిశీలనను నిలిపాలనే గవర్నర్ జనరల్ సూచన త్రోసివేత

కరాచీ, ఏప్రిల్ 8

"తూర్పు పాకిస్తాన్‌లో ఐక్యసంఘటన, పూర్తి విజయం సాధించినందున ప్రస్తుత రాజ్యాంగ నిర్ణయ సభకు రాజ్యాంగప్రణాళికను నిర్ణయించే అధికారంలేదని, ఆ పనిని అది మానుకోవాలనీ కోరుతున్నది. అందువల్ల రాజ్యాంగ ప్రణాళికప్రాథమిక సూత్రాల కమిటీ రిపోర్టును చర్చకు తీసుకోవడం ఆపివేసి, ఈ సభను వాయిదా వేయాలి," అని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ చేసిన ప్రతిపాదనను, పాక్ రాజ్యాంగ నిర్ణయసభ నేడు నిరాకరించింది.

గఫార్ ఖాన్ ఒక్కడే దానికి అనుకూలంగా ఓటు చేసాడు. ముస్లింలీగ్ సభ్యులు ఎక్కువ సభ్యులందరూ దానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

సభలోని హిందూ సభ్యులు కొంతకాలంగా సభను బహిష్కరిస్తున్నారు.

పాక్ రాజ్యాంగ నిర్ణయ సభ

ప్రాథమిక సూత్రాల పరిశీలనను నిలిపాలనే గవర్నర్ జనరల్ సూచన త్రోసివేత

కరాచీ, ఏప్రిల్ 8

"తూర్పు పాకిస్తాన్‌లో ఐక్యసంఘటన, పూర్తి విజయం సాధించినందున ప్రస్తుత రాజ్యాంగ నిర్ణయ సభకు రాజ్యాంగప్రణాళికను నిర్ణయించే అధికారంలేదని, ఆ పనిని అది మానుకోవాలనీ కోరుతున్నది. అందువల్ల రాజ్యాంగ ప్రణాళికప్రాథమిక సూత్రాల కమిటీ రిపోర్టును చర్చకు తీసుకోవడం ఆపివేసి, ఈ సభను వాయిదా వేయాలి," అని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ చేసిన ప్రతిపాదనను, పాక్ రాజ్యాంగ నిర్ణయసభ నేడు నిరాకరించింది.

గఫార్ ఖాన్ ఒక్కడే దానికి అనుకూలంగా ఓటు చేసాడు. ముస్లింలీగ్ సభ్యులు ఎక్కువ సభ్యులందరూ దానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

సభలోని హిందూ సభ్యులు కొంతకాలంగా సభను బహిష్కరిస్తున్నారు.

కరాచీ తేయాకు తోటలలో ఇటీవల ప్రకటించి నియమబడిన 600 మంది కార్మికులను తొలగించివేయాలని లేబర్ ట్రిబ్యునల్ తీర్పుచెప్పింది.

♦ ♦ ♦

తిరువాన్కూర్ కొచ్చిన్ ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను శ్రీ ఏప్రిల్ 11 న ఢిల్లీ వెళ్ళుతున్నారు. అక్కడ ప్రధాని నెహ్రూతోను, ఇతర మంత్రులతోను కలుసుకుంటారు.

భాషారాష్ట్రాలపై కాంగ్రెస్ వైఖరి

వర్కింగ్‌కమిటీ తీర్మానంపై శంకరరావుదేవ్ విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 8

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం కర్తవ్యం భాషారాష్ట్రాలు అవసరమా లేదా అని నిర్ణయించడం కాదు. భాషా రాష్ట్రాల నిర్మాణం ఎలా జరగాలి అనే విషయాన్నే వారు పరిశీలించాలి" అని సంయుక్త మహారాష్ట్ర పరిషద్ధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ కార్యదర్శి అయిన శ్రీ శంకరరావుదేవ్ నేడు చెప్పారు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, శ్రీ దేవ్ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ఒక ప్రశ్నావళిని ప్రకటించి వుండవలసిందని, దాని ప్రాతిపదికపై సమస్య పరిష్కారం అయివుండేదని అన్నారు. కమిషన్ సభ్యుల వ్యక్తిగత అభిప్రాయాలు ఎలావున్నా, వారునిష్పక్షికంగా వుండవలసి వుందన్నారు.

కమిషన్‌కు అభిప్రాయాలు నివేదించడంలో కాంగ్రెసు సభ్యులు ఇతర పార్టీలతో కలవరాదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని తాను అంగీకరించజాలనని శ్రీ దేవ్ చెప్పారు. ఈ తీర్మానం కల్యాణి కాంగ్రెస్‌లో ఆమోదించబడిన తీర్మానానికి పూర్తిగా విరుద్ధమన్నారు.

"ఈ విషయాన్ని పార్టీ సమస్యగా చేసి, కాంగ్రెస్‌పార్టీ సూచనలు తమ సూచనలు కావని ఇతరపార్టీలు అనేందుకు కాంగ్రెస్ ఎందుకు దోహదం చేయాలి ? అంతేకాక, ఇది ప్రజాస్వామ్యం కూడా కాదు. ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ నిర్ణయాలు కావు. ప్రాథమిక విషయాలపై మైనారిటీ అభిప్రాయాలను కూడా అంగీకరించాలి."

బొంబాయి నగరం ప్రత్యేక రాష్ట్రముగా వుండాలన్న వాదనను ప్రస్తావించి, దీనిని అందరు కలిసి చర్చించడం మంచిదన్నారు. బొంబాయి నగరాన్ని మహారాష్ట్రంలో కలపడంవల్ల నగరం వైవిధ్య స్వభావం మారిపోతుందని తాము నిరూపించగలమన్నారు. కలకత్తా బెంగాల్‌లోను, మద్రాసు తమిళనాడులోనూ వున్నట్లు బొంబాయి మహారాష్ట్రంలో భాగమైనవిషయాన్ని ఎవ్వరూ కాదనలేరన్నారు.

భాషా రాష్ట్రాల నిర్మాణత భారత ఐక్యతకు ప్రమాదం తెచ్చిపెట్టదని శ్రీ దేవ్ స్పష్టంచేశారు. రాష్ట్రాల కర్తవ్యాలు, కేంద్రకర్తవ్యాలు వేరువేరుగా వున్నవన్నారు.

మారెళ్ల గ్రామంపై పోలీసుల దాడి

అర్ధరాత్రివేళ నోటీసు, అరెస్టు

మారెళ్ళ, ఏప్రిల్ 6

నెల్లూరుజిల్లా దర్శి తాలూకా మారెళ్ళ గ్రామంపై మొన్న అర్ధరాత్రి వేళ పోలీసులు దాడి చేసి అనేక ఇండ్లు సోదా చేసారు. గ్రామ మునసబు దరిశాల వెంకటరమణారెడ్డి తానుకూడా ఒక తూపాకి దేబట్టి పోలీసులతో కలసి కమ్యూనిస్టు కార్యకర్తల ఇండ్లన్నీ గాలించారు. కాని ఆ సమయానికి యెవరు ఇండ్లలో లేనందున పెట్టెలను పిలిచి గ్రామమునసబు నోటికి వచ్చినట్టు తిట్టాడు.

గ్రామ కమ్యూనిస్టు కమిటీ ఆఫీసు తాళము పగులగొట్టి లోపలున్న పుస్తకములు, రికార్డు తీసులెట్టారు.

నిద్రలోనున్న రైతులఇండ్లపై దాడి చేసి శ్రీ సుంకర రామిరెడ్డి, దరిశాల అంజిరెడ్డి, శ్రీ సుంకర నర్సారెడ్డి, శ్రీ బి. పట్టాభి రామిరెడ్డి, ప్లానిక బైబ్యాడు శ్రీ అన్నం సోమయ్యగార్లను అరెస్టు చేసి తీసుకొని పోయారు.

బందరు

బందరు సర్కారు తోటలో గురువారం రాత్రి శ్రీ కాకి బాలప్రభాకర రావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరి రావుగారు వుపన్యసించారు. సర్కారు తోటలో ప్రస్తుతం వేసుకొన్న మూడు వందల కుటుంబాలవారికి ఇండ్లస్థలాలు మంజూరు చెయ్యాలనీ, రిజర్వు ఫారెస్టు నుండి సదరు భూమిని రికన్యూకరు మార్చి పట్టాలు ఇవ్వాలని సభలో కోరారు. పిమ్మట బందరు వైజ్ఞానికదళం వారిచే బుర్రకథ చెప్పబడింది.

పాక్-అమెరికా సంధిపై హైద్రాబాద్ అసెంబ్లీలో చర్చ: భారత ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తూ సభ్యుల ప్రసంగాలు

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, ఏప్రిల్ 9

పాక్ - అమెరికా సైనికసంధిని నిరసిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే ప్రతిపాదించిన అసధికార తీర్మానం యీవేళ హైద్రాబాద్ శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు వివిధపార్టీల సభ్యులు దాన్ని బలపరుస్తూ, భారతప్రభుత్వ మవలంబించే విధానాన్ని అభినందిస్తూ ప్రసంగించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం హైద్రాబాద్ శాసనసభ పాక్-అమెరికా సైనిక సహకార సంధిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే తెచ్చిన అనధికార తీర్మానం చర్చకు వచ్చింది. ఈ తీర్మానం అమెరికాతో అన్నివిధాలయిన సంబంధాలను తెంచుకోవాలనీ, ఇండో-పాకిస్తాన్ స్నేహ సంబంధాలను దృఢపరచేటందుకై బలీయమైన వుద్యమాన్ని బయలుదేరతీయాలని కోరుతూంది. నూతన పరిస్థితులను ఎదుర్కొనేటందుకై ప్రభుత్వంచేసే ప్రయత్నాలకు పూర్తిగా తోడ్పడ్డానికి నిశ్చయం ప్రకటించింది.

[ఈతీర్మానంపై మార్చి 17వ తేదీన కొంతచర్చ జరిగింది. తరువాయి నేడు కొనసాగింది.]

శ్రీ జె. ఆనందరావు (స్వతంత్ర) ఈవిధంగా ఉపన్యసించారు:

"అమెరికాకు మా కళ్ళు పోయాయి. పైనా చేయిజారిపోయింది ఈదశలో కొరియా యుద్ధంకూడా ముగియడంతో అమెరికా తయారు చేస్తున్న యుద్ధపరికరాల విడుదలకు దారిలేకుండా ఉంది.

"భారత జాతీయోద్యమ ప్రభావం పాకిస్తాన్ పాలకుల మీద లేదు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి మహమ్మదాలీ కాశ్మీర్ సమస్య పరిష్కరించబడాలంటే తాము బలపడాలన్నాడు. కాని బలపడడానికి బదులు బానిసత్వంలో పడుతున్నామని అతడు గ్రహించడం లేదు.

తూర్పు పాకిస్తాన్ ఎన్నికల పాఠం

"కాని, పాకిస్తాన్ ప్రజల ఆలోచనలు మరొక విధంగా వున్నాయి. తూర్పు పాకిస్తాన్ ఎన్నికలు దానిని నిరూపించాయి. అమెరికనులతో సహకరించ గోరుతున్న ముస్లింలీగ్‌కు 300 పైగా వున్న స్థానాలలో తొమ్మిది మాత్రమే వచ్చాయి. ప్రజలు ప్రభుత్వ విధానాల నంగీకరించడం లేదనడానికి కింతకన్న బలమైన తార్కాణం ఏమిటి ?

"కాని, ప్రజల అభిప్రాయాలను, నిర్ణయాలను సామ్రాజ్యవాద ప్రభుత్వాలు లెక్కచేయకుండా ముందుకు సాగాలని ప్రయత్నిస్తున్నాయి. మూడవ హైడ్రోజను బాంబు పరీక్ష వారి యుద్ధోన్మాదానికి ప్రత్యక్ష నిదర్శనం. ఆమాదిరి సర్వ వినాశనాయుధాలతో ప్రజలను భయపెట్టాలని వారి ఆలోచన.

"ఈ దశలో అన్ని పార్టీలు కలిసి తీవ్రమయిన ఆందోళనచేసి యుద్ధోన్మాదుల చర్యల ఖరకట్టాలి.

సోవియటు విధానం

"సోవియటు యూనియను గత యుద్ధంలో బాగా దెబ్బతింది. వాళ్ళకి యుద్ధం అంటేఏమిటో అనుభవంవుంది. రెండోది వారికి అదనపు సరుకులు వనుల్చుకోనేటందుకు మార్కెట్లు వెతుక్కోవలసిన అవస్థలేదు. ఈ విషయాన్ని గురించి సుప్రసిద్ధ భారతశాస్త్రవేత్త శ్రీ కుమారస్వామిరాలు సోదాహరణంగా నిరూపించారు.

"కనకనేవారు సర్వవిధ్వంస సాయుధాలపై నిషేధంపెట్టాలనీ, సైన్యాలను తగ్గించాలనీ,శాంతినిస్థాపించాలని తొమ్మిదేళ్ళుగా తీవ్రప్రయత్నం చేస్తున్నారు. వారిని మనం బలపరచాలి. వారి రాజకీయ విధానాలయిన ఎటువంటి అభిప్రాయం వున్నా వారి శాంతివాంఛ మన వాంఛతో సరిపడుతూంది గనుక దానిని మనం బలపరచాలి.

అసమస్య

"ఇది హిందూ - ముస్లిం సమస్య కాదు. పాక్-భారత ఘర్షణ సమస్య కాదు. ఇది సామ్రాజ్యవాదులు ప్రపంచంమీద రుద్దదలచుకున్న బానిసత్వ సమస్య. వారు ప్రజానీకంలో విభేదాలు కలిగించి తమ పట్టాన కొందరిని చేర్చుకొని, తమ పబ్బం గడుపుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

"ఈ ప్రమాదాన్ని ప్రతిఘటించడానికై భారత ప్రభుత్వం చేస్తున్న అన్ని ప్రయత్నాలలో మనం అందరం సహకరిస్తాం."

తరువాత శ్రీ ఉద్ధవరావు పాటిల్ (యు. పి. పి.) ఈ విధంగా ఉపన్యసించారు.

హిట్లర్ మాదిరిగా

"గతంలో హిట్లరు మాదిరిగా పెట్టుబడిదారీ దేశాలు సోవియటు వ్యతిరేక పోరాటానికి అన్ని సన్నాహాలు చేసుకొంటూన్నారు. ఉత్తర అట్లాంటిక్ సంధి దానికి మొదటి మెట్టు. మధ్యధరాసముద్ర ప్రాంత సంధిప్రయత్నాలు రెండో మెట్టు. కాని ఒక రహస్యముంది. వారు చైనా - రష్యాల భయాన్ని సాకుగాచూపి మిగిలిన దేశాల్ని మొదటి ముద్దగా మింగెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. కాశ్మీర్ సమస్య పాక్-భారత దేశాలు రెంటిమీదా పెత్తనం సంపాదించడానికి తోడ్పడలేదు. కనక యీ కొత్తఎత్తుఎత్తారు. అమెరికనులు భారత దేశంతో యుద్ధంచేయడం తమ ఉద్దేశం కాదంటున్నారు. కాని నేడుపాకిస్తాన్ దేశంభారతదేశంమీద దాడిచేస్తేతమదగ్గరవున్నదాడివిమానాలు,ఫిరంగిబాంబులు అమెరికావేగాని పాకిస్తాన్ దేశంలో తయారయినవి కావని గమనించవలసి వుంది.

"పాకిస్తాన్ ఇతరులవద్ద బాంబులు తెచ్చి, మరొకరిని దబాయించగలవని కలలు కంటూందిగాని, ఈ బాంబులే పాకిస్తాన్ స్వాతంత్ర్యాన్ని ఎగరగొట్టేస్తాయి.

"ఇండో చైనా ప్రజలు ఫ్రెంచి సామ్రాజ్యవాదం చేతులనుంచి విముక్తి చెందడానికి పోరాడుతున్నారు. ఆ ప్రజల పోరాటాన్ని అమెరికా అభిమానించడంలేదు. పైగా ఇండోచైనా ప్రజల నణచ ప్రయత్నిస్తున్న ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు ఆయుధ సామగ్రి, ధనం దండిగా సహాయం ఇస్తున్నారు. అమెరికా ఇచ్చే సహాయం స్వాతంత్ర్య రక్షణకు కాదనీ, స్వాతంత్ర్య హరణకే ననీ చెప్పడానికింతకన్న ప్రత్యక్షోదాహరణ ఏంకావాలి ?

పాకిస్తాన్ ప్రజలకు చేయూత నిస్తాం

"పాకిస్తాన్ ప్రజలు అమెరికా - పాక్ సంధిని వ్యతిరేకిస్తున్నారు. వారి ప్రయత్నాలకు మనం బలపరుస్తాం. భారత పాకిస్తాన్ ప్రజల మధ్య స్నేహ సంబంధాలను వృద్ధి చేసుకుందాం.

"యుద్ధోన్మాదులకు, యుద్ధానికి వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించాలి. అమెరికను సలహాదారులను, యాత్రికులను మిషనరీలను, ఒక కంట కనిపెట్టి వుండాలి."

శ్రీ సుకుమార్ సేన్ (కాంగ్రెసు) ఈ విధంగా ఉపన్యసించారు.

"ఈ సంధి పాకిస్తాన్ అమెరికాల స్వంత విషయం అనడానికి వీలులేదు. అది యుద్ధాన్ని భారత దేశపు సరిహద్దులలోకి తెస్తుంది. భారత ప్రభుత్వ విధానం యుద్ధమును నివారించగలయింతదూరంలో వుంచాలనేదే. ఆసియా ప్రజలు తమలో తాము పోరాడుకొనేలా చేయాలనేది అమెరికా పుద్దేశం. ఆయుధాలకోసం, ధన సహాయంకోసం తమమీద ఆధారపడి వుండాలనేది వారి ఎత్తు. ఈ ఎత్తులో పాకిస్తాన్ పడింది. ఇది వారి స్వాతంత్ర్యానికే నష్టకరం."

మరికొందరు సభ్యులు ఉపన్యసించిన తర్వాత చర్చ సమాప్తమయింది.

ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు తీర్మానంపై వోటుంకరుగ ఒత్తిడిచేయవద్దని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ దేశ్‌పాండే చర్చకు కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయమని సూచించగా సభవారందు కంగీకరించారు.

హైడ్రోజన్ బాంబుపై నెహ్రూ ప్రకటనకు విద్యార్థుల హర్షం

అ. భా. వి. ఫెడరేషన్ ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 9

హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను వెంటనే నిషేధించాలని పార్లమెంటులో నెహ్రూ చేసిన ప్రకటనను హృదయపూర్వకంగా బలపరుస్తూ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ శక్రటేరియట్ వారు ఒక ప్రకటన చేశారు.

యావద్భారత దేశంలోని విద్యార్థులు ఈ బాంబు ప్రయోగాలను ఖండించుతారనీ, ఈ బాంబులను నిషేధించుటకు, ప్రపంచ శాంతి రక్షణకు తమ యావచ్ఛక్తులు వినియోగించుతారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కృష్ణా సిమెంటు కార్మికుల సమ్మె నోటీసు

మంగళగిరి, ఏప్రిల్ 10

కృష్ణా సిమెంటు కంపెనీ పనివారల సంఘ సమావేశం శ్రీ ఎన్. వి. రంగారావుగారి అధ్యక్షతను 9వ తేదీన జరిగింది. అధ్యక్షులు హైద్రాబాదులో జరిగిన సిమెంటు త్రైపాక్షికసమావేశంలో జరిగిన నిర్ణయాలు వివరించారు. తర్వాత సంఘ కార్యదర్శి, సహాయ కార్యదర్శి గార్లయిన రాయప్ప, ఎ. శివరామకృష్ణయ్యగార్లు సమ్మె నోటీసును గురించి మాట్లాడిన పిదప లేబరు కమిషనరు, కన్సీలియేషను ఆఫీసర్ల దగ్గరనుండి ఏసమాధానం రానందున వారము రోజులలో సమ్మె నోటీసు యివ్వడానికి తీర్మానించారు.

ఏలూరు పట్టణంలో "పెద్దమనుష్యులు"

ఏలూరు, ఏప్రిల్ 8

సి. ఆర్. రెడ్డి కాలేజీకి టీచింగు గ్రాంటుగా ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు 40 వేల రూపాయల చలానా మార్చి నెలలోనే మాయబడినట్లు తెలుస్తూంది. కాని ఆ సొమ్ము కాలేజీ అక్కౌంటుకు ఇంతవరకూ జమ కట్టబడలేదు. కాలేజీ కమిటీకి కరెస్పాండెంటు, కోశాధికారి శ్రీ ఉమ్మా సత్యనారాయణగారు అధ్యక్షులైన శ్రీ దామ్మేరు రంగారావుగారు ఈ విషయాన్ని దర్యాప్తు చేయటానికి ప్రత్యేకంగా యీ దినమే ఏలూరువచ్చి విచారణ ప్రారంభించారు.

జనార్దనస్వామి దేవాలయ నిధుల నుంచి మూడువేల రూపాయలు అంతర్ధానమైనవని. దీనివిషయమై దర్యాప్తు ముగిసింది. కాని ఫలితం తేలినట్లు కనిపించదు.

అప్పర్ బ్యాంక్ నిధులనుంచి సుమారు 14 వేల రూపాయలు కనిపించటంలేదని, బ్యాంకు లెక్కలను తణిఖీ చేస్తూవున్నట్లు తెలుస్తూంది. గత మూడు సంవత్సరాల్లో ఒక ప్రజాసోషలిస్టు నాయకుని ఎన్నికవ్యయానికి ఖర్చులకు ఆ సొమ్మును సద్దుబాటు చేసినట్లు, ఆయన ఈ విషయం దైర్యపడకుండా ఖర్చుచేసిన సొమ్మును తిరిగి చెల్లించటానికి అంగీకరించినట్లు తెలుస్తూంది.

ఈ 'పెద్దమనుషుల' ప్రవర్తన ప్రజలను ఆందోళన పెడుతూంది. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని దర్యాప్తు చేయాలని స్థానిక యువజన సంఘం ఆందోళన చేస్తున్నది. (వి. వి.)

అమరజీవి కుటుంబరావు స్మారకసభ

6,000 మంది ప్రజల శ్రద్ధాంజలి

మామిళ్లపల్లి, ఏప్రిల్ 8

కృష్ణాజిల్లా మామిళ్లపల్లి గ్రామంలో అమరజీవి కుటుంబరావుగారి స్మారక సభ మార్చి 30 వ తేదీన శ్రీ జె. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. సభకు సుమారు ఆరువేల మంది ప్రజలు హాజరైనారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కడియాల గోపాలరావుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి ఉపన్యసించారు.

తరువాత అధ్యక్షులు శ్రీ శాస్త్రిగారు అమరజీవి కుటుంబరావుగారి జీవిత విశేషాలను వివరించారు. "ప్రజాశక్తి అక్షయమైనది. దీని నణచజూచే ప్రజాద్రోహులకు హిట్లర్, మోడో, టాంగ్‌లకు ఏగతిపట్టిందో అగతి తప్పద"ని హెచ్చరిక చేశారు.

స్థానికంగా భీమవరం పౌరకార్మిక సంఘం వారిచే అమరజీవి బుర్రకథ చెప్పబడింది.

1954 ఏప్రిల్ 11 అదివారం
జయ సంవత్సర
చైత్ర - శుద్ధ
నవమి తె. 2-51
పుష్యమి తె. 3-32

తెఱుపులు

గోదావరి ఆనకట్టపై రహదారికి లంచాలు

ఆర్యా !

గోదావరి ఆనకట్టమీదుగా లారీలు వెళ్ళాలంటే ఇటునుంచి 6 రూ॥లు అటునుంచి 6 రూ॥లు ప్రభుత్వానికి చెల్లించాలని నియమంవుంది. కాని ఆనకట్ట ఉద్యోగులు 6 రూ॥లకు రశీదులిచ్చి 7 రూ॥లు వసూలు చేస్తున్నారు. ఇదిగాక చిల్లరమల్లరగా మామూళ్ళను కూడాతీసుకుంటున్నారు. ఈ విషయం ప్రభుత్వం విచారించి వెంటనే చర్య తీసుకోవా

గోదాన్

శ్రీ ప్రేమచంద్ సీరియల్ నవల

పేదరైతు హోరీబతుకు నడిబజారున పడింది. కూలీనాలీ లేదు. బాకీలు పెరిగిపోతున్నాయి. అతనివున్న కాస్త మడిచేక్కా— అప్పులవాళ్లు తన్నుకుపోవడానికి సిద్ధంగావున్నారు. "ఈ బాధలన్నీ ఎందుకు? అప్పులూ పోతాయి. నువ్వు సుఖపడతావు; రూపను రాంసేవకు కిచ్చి ముడిపెట్టు" అని హోరీ చెవినిల్లుకట్టుకుని శాస్త్రి శతపోరిచెప్పాడు. రాంసేవక్ ముసిలివాడు. తన కూతురు రూప ముక్కు-పచ్చలారనిపిల్ల. మొదట అంగీకరించకపోయినా ధనియాకూడా తుదకు వొప్పుకుంది. రూపకూ ముసలి రాంసేవకుకూ వివాహం అయిపోయింది. రూప అన్న గోవర్ కూడా పెళ్ళికివచ్చాడు. కళ్ళనీళ్ళుపెట్టుకుని పుట్టింటనుంచి రూప అత్తవారింటికి వెళ్లిపోయింది.

అని వాపోయాడు. కాని యివ్వాళ గోవర్‌ని చూస్తూంటే, చీకట్లో దారిని చూపించే ఆశాజ్యోతిని చూచినట్లుంది.

అత్తవారింట్లో రూప పని హాయిగానే వుంది. రూపకి, బాల్యంలో ఒక్కసారే ఒకటి పెద్దలోపంగా కన్పించేది: డబ్బుకంటే విలువైన వస్తువులేదని అనుకునేది చిన్నప్పుడు. ఇప్పుడా కొరతలేకుండా పోయింది. రాంసేవక్ నడికారు వాడే ఐనా, ప్రస్తుతం నవయువకుడిలా వుంటున్నాడు. అతను ముసలివాడన్న ఆలోచనే లేదు రూపకు. ముసలివాడైనా, పడుచువాడైనాసరే, అతడు తన భర్త అని మాత్రం అనుకునేది రూప; అతన్ని తన భర్తగా స్వీకరించేందుకు, అతని ఆకారవికారాంతో గాని, వయసుతోగాని నిమిత్తం లేనే లేదు. నిజమే! రూప మంచి వయసులో వుంది; యౌవనంలో వుంది. కాని తన యవ్వనాన్నీ, అందచందాలనూ, మరోవ్యక్తి ఆనందించాల్సిన్నే భావంలేదు రూపకు. అట్లా అని, రూప శృంగారం చేసుకోకుండా వుండేది కాదు. శృంగారం చేసుకుని, అద్దంలో చూచుకొని, తనలో తానే ఆనందించుకునేది; ముసుసుకునేది, రాంసేవక్ వున్నప్పుడు ఆమెద ప్రవర్తన మరో విధంగావుండేది. గృహిణిలా గృహకృత్యాలనిర్వర్తించటంలోమునిగిపోయేది. తన యవ్వనాన్నీ, అందచందాలనీ చూపించి, భర్తను బాధపెట్టటం అన్న, నిగ్గుపడేట్లు చేయటం అన్నా ఆమెకు యిష్టంవుండేదిగాదు. యేదో 'వెలితి'గా వున్నదనే భావమే వుండేదే కాదు రూపకు. ఇంటిముందున్న ధాన్యపురుల్నీ, గాడెల్నీ, యింటిచుట్టూవున్న పచ్చని పైరుల్నీ చూచి, సంతోషించుకొంటూ కూర్చునేది.

అంతేగాదు. తన పుట్టింటి వాళ్ళని సుఖపెట్టాలని చూచేది యెప్పుడూనూ. వాళ్ళ బీదతనం పోగొట్టే దెట్లా? ఇంకా ఆ ఆవుసంగతి జ్ఞాపకం వుంది వచ్చేటప్పుడు యెంతో ఆప్యాయతవున్న బంధువులా వచ్చింది; అందరుగుండెల్లోనూ చిచ్చుపెట్టి, తన దారిని తాను పోయింది. ఆ ఆవు సంగతి తలచుకున్నకొద్దీ, బాధ పెరిగిపోతుంది. ఈ యింట్లో అడుగుపెట్టిందన్నమాటేగాని ఇది తన స్వంత యిల్లనే భావం, ఇంకా రూపకి కలగలేదు. ఇప్పటికీ పుట్టిల్లే తన యిల్లని భావిస్తూంది. పుట్టింట్లోవాళ్ళే ఆత్మీయులు, వాళ్ల సుఖదుఃఖాలే రూప సుఖదుఃఖాలు గూడాను. ఈ ఇంటిముందున్న గాడెలన్నిటినిచూచినా పుట్టింటిముందు కట్టేసిన ఆవును చూచినప్పుడు కలిగినసంతోషంలోపదోవంతు సంతోషం కూడా కలగటంలేదు. తన తండ్రి కోసం తీరనే లేదు. ఆ ఆవు వచ్చినప్పుడు యెంత సంతోషించాడు! ఆకాశంయంచి దేవత దిగొచ్చిందా అన్నట్లు ఆనందించాడు. తర్వాత, చేతిలో డబ్బు ఆడలేదు; అందుకనే యింకో ఆవును కొనలేక పోయాడు. ఐనా, యింకా తీరలంటే ఒక ఆవు కొనుక్కుని, యింటిముందు కట్టేసుకుని కళ్ళారా చూడాలనే ఆమెద కోరిక ఈ మధ్య పుట్టింటికి వెళ్ళేప్పుడు, అక్కడ పాకలోపల్ల వొకావుని తోలి కెళ్ళింది. ఐనా అప్పటిదాకా ఆగటం దేనికి? ఒక మనిషికిచ్చి, తోలిపెట్టేస్తే పోదూ? రాంసేవక్‌ను అడగటమే అలస్యం. అడ్డుమాటే అంగీకరిస్తాడు. మర్నాడే ఒక కోడెదూడని పిలిచి, ఆవుని కన్న వారింటికి తోలిపెట్టియ్యాలి. నాన్నతో అన్నయ్యగారన్నట్లు పొలం కని తోలిపెట్టాలని చెప్పుకుని చెప్పాలి కన్నతో. హోరీగూడా ఎక్కడైనా ఒక ఆవుని పంపాయిస్తేనే బాగుంటుందని ఆలోచిస్తూనేవున్నాడు. ఈమధ్యనే. గోవర్ వాళ్ళబ్బాయి మంగల్ ఇక్కడే వుంటున్నాడు కిస్సాను. అయితేగోవాడు తన మనుమడ్ని చేసుకుని, గోవర్ కొడుకుచేతుల అ వుంచి డాక్టర్మన్నగాక, అంటే మాలతీ దగ్గరవాళ్ళగాక, ముజుల పిల్ల, వాడిని పెంచటం అంటే మాటలాయె!

రత్నపురుషవేషం

(WITH CALCIUM & GOLD)

సువర్ణము మొదలగు భస్మములు చేర్చబడినవి. వాని కాంతి, నిస్సత్తువ, శుక్లవస్త్రము, అతిమాత్రము, అత్యుష్ణము గుండెదడ, కాళ్ళు తీపులు మొదలగు సమస్త మేహములు హరించి బలమును, కాంతిని, వీర్యమును పుష్టియు, అతి మిత ధాతుపుష్టి నివ్వగలదు. అనేక యోగ్యతా పత్రములు కలవు.

20 మి. బిళ్ళ రూ. 3 12 బిళ్ళలు 1-0-0

అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీ బ్రాంచి రోడ్డు — విజయవాడ-2.

అనుపాదం;

పి. చెంచురామయ్య

కులు తిని, మళ్ళీ నూలు వడుకుతూ కూర్చునేవాడు. పండుకునే ప్పటికి రాత్రి వొంటిగంటయ్యేది. ధనియాగూడ అతనితోపాటు రాట్నం వడుకుతూ కూర్చునేది. ఇద్దరూ, యెండి, కట్టె పుల్లలా తయారయ్యారు ఆవును కొనుక్కోకపోతే యెట్లా? రాంసేవక్ గారు యిచ్చిన డబ్బు గూడా చెల్లగట్టాలి.

ఒకనాడు రాత్రి పన్నెండు గంటలయ్యింది. ఇద్దరూ కూర్చుని, నూలు వడుకుతున్నారు. "నిద్దరోస్తుంటే యెళ్ళి పడుకో. మళ్ళీ తెల్లారుజామునే లేవాలిగా." అన్నది ధనియా.

హోరీ తలెత్తి, ఆకాశంవంకచూచి, యిక్కడేవుంది? తిండానికి దొరికే కాని, డబ్బేది? అప్పట్లవకాస్తూ ఆనాడే ఒకకంట్రాక్టరు రోడ్డు వేయించుతానంటూ వచ్చాడు. హోరీ గబగబా ఆయన దగ్గరకెళ్ళి కూలికి కుదిరాడు. రోజుకు ఎనిమిదణాల కూలి. ఏ రెండు నెలలో పనిచేస్తేనే గాని, ఆవుకు పెట్టవలసిన ఖర్చు పూడదు. ప్రొద్దుగూకులు, ఎండక వానక పడగాలక పని చేసేవాడు. చీకటిపడ్డ తర్వాత యింటికి వచ్చి, నాలుగు మెతుకులు తిని, మళ్ళీ నూలు వడుకుతూ కూర్చునేవాడు. పండుకునే ప్పటికి రాత్రి వొంటిగంటయ్యేది. ధనియాగూడ అతనితోపాటు రాట్నం వడుకుతూ కూర్చునేది. ఇద్దరూ, యెండి, కట్టె పుల్లలా తయారయ్యారు ఆవును కొనుక్కోకపోతే యెట్లా? రాంసేవక్ గారు యిచ్చిన డబ్బు గూడా చెల్లగట్టాలి.

ఒకనాడు రాత్రి పన్నెండు గంటలయ్యింది. ఇద్దరూ కూర్చుని, నూలు వడుకుతున్నారు. "నిద్దరోస్తుంటే యెళ్ళి పడుకో. మళ్ళీ తెల్లారుజామునే లేవాలిగా." అన్నది ధనియా.

హోరీ తలెత్తి, ఆకాశంవంకచూచి, యిక్కడేవుంది? తిండానికి దొరికే "వస్తాలే. పడైందనుకుంటా. నువ్వెళ్ళి నిద్రపో." అన్నాడు.

"నేను నుధ్యాన్నం పూటొకకునుకేస్తున్నాగా."

"నేనూ అక్కడ చెట్టుకింద నడుంవాలుస్తూనే వున్నాలే."

"బాగా పడగొట్టటం లా మరి."

"నీడుందిగా."

"యేవోబాబూ. పడకేస్తావేవోనని భయంగావుంది."

"వూరుకోవే! నీ గొడవనూ నువ్వూనూ! తీరికవున్న వాళ్లేస్తారు పడక. మనకి రెక్కాడితే గాని డొక్కాడదాయె. యింకా మనం పడకేయడమేస్తాం? ఈసారి గోవర్నాస్తే రాంసేవక్కి వ్వాన్సిచూర్లో సువర్ణాన్న జలేస్తాడేనోనని నాబాధ. యింతో కొంత పట్టుకురాడంటా. యీయేటికీ అప్పుతీర్చస్తే, తర్వాతమాట దేవుడెరుగుదు."

"మెదిత్తే, కదిత్తే గాపకడవో సన్నాసుబిడ్డ. నాబిడ్డ బంగారంకాదూ?"

"అంతేలేవే, ఆడబోయిన తీర్థం వెదురైందని."

"మంగల్ యెంతబాగావుండేవాడు యిక్కడి కొచ్చినప్పుడు? నిద్దిక్కడి కొచ్చి, బక్కచేపిపోయాడుగాని."

"అక్కడంటే పాలూ, పెరుగూ, నెయ్యి కావాల్సినంత తాగేవాడు. యిక్కడేవుంది? తిండానికి దొరికే టప్పటికే గొనస్కైపోతాండె. యెం జేస్తాం?"

"ఆఁ నువ్వు నామాటింటగావంటే. తనకు రూకలంటేలేదుగాని మెడకొక డోల్నట్టు, ఖర్చు పేరసాయంగూడా నెత్తిని పెట్టుకుంటిని."

"యేం చేస్తావే? మనధర్మం మనం చెయ్యకపోతే యెట్లా? హీరాపారపాలే చేశాడనుకో. అందుకని వాడి పిల్లాజల్లా నష్టపట్టం యేం న్యాయం చెప్పు. మనం తిప్పితే వాళ్లకి మాత్రం యెవరున్నారు చెప్పు? మనం గూడా అదుకోకపోతే వాళ్లేం చెయ్యేవారో ఆలోచించావ్? యింతచేసినా మంగ్రూ సావుకారు వ్యాఖ్యాం వెక్కనే వేసాడు."

"యెందుకెయ్యడూ, డబ్బు పాతికేసుక్కూచ్చుని, బాకీ చెల్లకట్టకుండావుంటే?"

"అదేం వాగుడే? పండిం దాంతో పొట్టనిండు తాందీ, పాతికేస్తాం దంటావుగాని."

"యింతకీ హీరా యేంచయ్యాడంటా?"

"ఎప్పుడో వొకసారితిరిగొస్తాడనేనే నా నమ్మకం."

తర్వాత యిద్దరూ లేచివెళ్ళి పడుకున్నారు నిద్రపోయారు.

హోరీకి మెలకువ వచ్చేటప్పటికి యింకా తెల్లవారలేదు. కళ్ళు నులుపుకుని చూస్తే ముందు హీరా నిలబడివున్నాడు. చెరిగిన గడ్డం, చిరిగిన గుడ్డలు, పీక్కుపోయినముఖం, మనిషి బాగా చిక్కిపోయాడు. పరుగెత్తుకెళ్ళి హోరీ కాళ్ళమీదపడ్డాడు.

హీరానిలేపి, కౌగలించుకుని, "ఇంతచిక్కిపోయావేం బాబూ? యివ్వాళ్లా నిన్ను తల్చుకుంటూనే వున్నాం. బబ్బు పడ్డావా యేంవన్నా?" అనడిగాడు హోరీ.

ఇప్పుడు హీరాని చూస్తూంటే, తాను కావాలని కోనుక్కు- తెచ్చుకున్న గోమాతని పొట్ట బెట్టుకున్న హీరాగాగాని, తన జీవితం అంతా నాశనం చేసిన హీరాగాగాని కన్పించలేదు. తల్లీ దండ్రీలేని చిన్న తమ్ముడిలా నిలబడివున్నాడు హోరీ యెదుట. ఈ తుచ్ఛ జరిగిన పాతిక ముప్పై సంవత్స

[మిగతా 6 వ పేజీలో]

విశాలాంధ్ర

మన రక్షణ పరిశ్రమలో బ్రిటిష్ సలహాదార్లజోక్యం

★

పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు రుజువుచేసిన అంశాలు

[విశాలాంధ్ర విలేఖరి]

మార్చి 25, 26 తేదీలలో రక్షణశాఖ పద్దుపై ప్రజాసభలో జరిగిన చర్చ ఒక విషయాన్ని స్పష్టంచేసింది. మన సేనల తరిఫీదు, ఆయుధాల సప్లయి బ్రిటన్‌మీద ఆధారపడి ఉన్నాయి.

పరదేశంలో మందుగుండుఫ్యాక్టరీల అభివృద్ధి "సంతృప్తికరంగా ఉందనీ, "బ్రిటిష్ సలహాదార్ల వినయవిధేయతలను తాను "శంకించడంలే"దనీ నెహ్రూ నొక్కి చెప్పినమాటలెవరినీ సంతృప్తిపరచలేదు. వాస్తవపరిస్థితి యిందుకు వ్యతిరేకమని రుజువుచేయడానికి ప్రతిపక్షసభ్యులనేకం ఉదాహరణ లిచ్చారు.

అంబర్‌నాథ్ మందుగుండు ఫ్యాక్టరీపై బ్రిటిష్ ఆఫీసరు అజమాయిషీ

శ్రీ ఈశ్వరన్ పట్నాయక్ (స్వతంత్ర) అంబర్‌నాథ్ మందుగుండు ఫ్యాక్టరీని గురించి చెప్పారు. ఈ ఫ్యాక్టరీకి ఒక బ్రిటిష్ పెద్దమనిషి సూపరింటెండెంటుగా ఉన్నాడు. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తికుల అవకాశాలన్నీ వినియోగింప బడ్డంలేదు; చాలా తక్కువ సరుకు తయారవుతోంది.

ఒకసారి పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీచే నియమింపబడిన ఉపసంఘం యీ ఫ్యాక్టరీ చూడ్డానికి వెళ్ళినప్పుడు, అందులో పనిచేసే ఒక కార్మికుడు ఉపసంఘ సభ్యుల్ని కలుసుకున్నాడు. కార్మికుల కష్టాలను గురించికాదు అతడు వారితో చెప్పింది; అధికారులమీద ఫిర్యాదులూ అతడు చేయలేదు. ఫ్యాక్టరీ యొక్క ఉత్పత్తి అవకాశాలన్నిటినీ ఉపయోగించుకోగల మార్గాలను అతడు చూపించాడు.

ఇది బ్రిటిష్ సూపరింటెండెంటు దృష్టిలో మహాసేర నుయింది. దేశరక్షణను శక్తివంతం మొనర్చడానికి కుతూహలపడ్డ ఆ యువకుడు దేశద్రోహిగా పరిగణింప బడ్డాడు. అతని కోసం రక్షణ శాఖోద్యోగులు వేటాడుతున్నారు.

బ్రిటిష్ సూపరింటెండెంటుకి కావలసింది అంబర్‌నాథ్ ఫ్యాక్టరీ సరుకు తగినంత తయారుకాకపోవడం. తత్ఫలితంగా బ్రిటిష్ అధికారి భాగాలు కొనుక్కోవలసిన స్థితి ఏర్పడుతోంది.

ఈ బ్రిటిష్ సూపరింటెండెంటు మురాద్‌నగర్‌లోని ఒక రహస్యస్థానాన్ని కాజేశాడనీ, అది ఇప్పుడు పాకిస్తాన్‌లో ఉందనీ ఆ ఈ మా వరణ్ పట్నాయక్ తెలియజేశాడు. ప్రస్తుతం అతడు పాకిస్తాన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రభుత్వసభ్యుడు శ్రీ మహావీర త్యాగి ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, ఆ రహస్యస్థానం ఎక్కడికీ పోలేదనీ, ముక్కలుముక్కలుగా చింపివేయబడిందనీ అన్నాడు.

తూటాల ఉత్పత్తిలో మోసం

బ్రిటిష్ సలహాదార్లు మన రక్షణ కార్యక్రమాన్నెలా తూట్లు పొడుస్తున్నారో చెప్పడానికి శ్రీమతి రేణూ చక్రవర్తి మరొక ఉదాహరణ ఇచ్చింది. ఒక మందుగుండు ఫ్యాక్టరీలో 20-40 మిల్లీమీటర్ల తూటాలు తయారవుతున్నాయి. స్విట్జర్లండ్ నుంచి వచ్చిన "నిపుణులు" దానికి సలహాదార్లు. ఒక బ్రిటిష్ అధికారి ఆధ్వర్యాన ఏర్పడ్డ సాంకేతిక సంస్థ ఒకటి ఆ ఫ్యాక్టరీకి అనుబంధంగా వుంది. అందులో ఉత్పత్తి చేయబడిన తూటాలు మంచివి కావని బ్రిటిష్ ఉద్యోగి చెప్పడంవల్ల వాటి ఉత్పత్తి ఆగిపోయింది. బ్రిటన్ నుంచి తూటాలు దిగుమతి చేసుకోవలసివచ్చింది. ఉత్పత్తి ఆగిపోయినట్లు మంత్రికూడా అంగీకరించాడు. కాని ఎవరికీ నచ్చని సంజాయిషీ యిచ్చాడు.

బ్రిటిష్ సలహాదార్ల వినయ విధేయత

(మిగతా 6 వ పేజీలో)

కాలం

అరుద్ర

ఎందులోంచి, ఎప్పుడు, ఎలాగ పుట్టింది కాలం?
ఎవరపల్ల, ఎవరికోసం జరిగిందీ ఇంద్రజాలం?
ఏది దాని తల్లివేరు, ఎలా సూసుకొంటుందీ పెన్నరూరు?
ఏమిటి దీని భాష ఏమిటి దీని శబ్ద సముద్రఘోష?
ఏమిటి కాలు? ఏమిటీ దాని పారిభాషిక పదజాలం?

ఏ తొలివేకువ ఉలిపొర వెలుతురులో
అలసిపోయిన ఆలోచన మోస్తరుగా
రంగువెలసిన ఏపేగుచుక్క మాదిరిగా
ఆదివేదం గర్భంతు కెత్తి కొడికూత కూసినప్పుడు
మేల్కొన్న మానవజాతి, మేల్కొన్న మానవజాతినే
మేల్కొలిపినప్పుడు—(ఎప్పుడో అప్పుడు!)
ఎలాగో పుట్టిందా ఈకాలం
ఆకాలానికి పుట్టిందా కాలమానం?

తనకు తానై పుట్టి అంతమే లేనట్టి
నిరంతర కాలానికి నిర్వచనం ఏమిటి?
ఆదిలో ఏముంది? అంతా శూన్యం!

శూన్యం నిద్రలో సూర్యుడు కలలాగ పుట్టాడు
ఆ కుర్రు బహుశా కాలం కానచ్చు.
దాని మారుపేరు కొత్తశ్చన్ మార్కు—
అది సురాసుర మానవుల పన్నెక్ పార్కు.
శూన్యంలోంచి సూర్యుడు పుట్టి
సూర్యుడితో కాలం పుట్టితే
కాలం రుక్క— జనన కాలం గుణించండి
లెక్క—పెట్టలేని సంవత్సరాలు లెక్క—పెట్టండి
పాలసముద్రంలోనే పాలిచ్చే హామధేనువు పుట్టినట్లు
కాల సముద్రంలోనే కనబడ కాలం పుట్టిందా?

కాలస్వరూపం విరి కాదు ఆవిరి
కాల రహస్యం పురి కాదు ఊపిరి
మానవుడి నిట్టూర్పుకి ఓదార్పు
మార్పులు కూర్పు నునకు చేతికానిసేర్పు
సర్వ లోకైకనాథుని చేతిలో మూడు తీగల హార్పు
పరిపరిధమ నామ వాచకం, ప్రాణానికి సర్వస్వం
ఒక్కటక్క— అసమాపక క్రియ, మృత్యువుకి పర్యాయపదం
వేదాంతికి ఆస్థమితుడు విజ్ఞానికి గర్భ శతుడు
సామాన్యుడికి మార్గదర్శి, లోకానికి సూర్యరశ్మి
కాలం మన ఆశల ప్రశ్నలకి జవాబు
కాలం మన ఆశయాలు పెట్టే సవాలు

సమిష్టి జీవన [illegible]
వ్యష్టి జీవితం [illegible]
వ్యక్తిగతంగా [illegible]
ఆ వ్యక్తి [illegible]
కడుపారి కంటిరెప్పలో అంతరాత్మగుంది
అంతమాత్రాన అంతకు ముందు అలుపు కాలం లేదా?

మాతృగర్భాన యోగనిద్రలో తలక్రిందులా
పదిమాసాలు చేసే తపస్సు యొక్క—
పారమార్థిక వడుపెంత?

అదికూడా ఆ వ్యక్తియొక్క— వ్యక్తిగత కాలం కాదా?
అంతకు ముందు ఆ గర్భాన పడడానికి పూర్వం
తండ్రి మనస్సులో తలంపుగా
తమస్సులో మెరపుగా
అతడి తపస్సుకి చరమ వరం లాగ
చర్మంలో కోర్కెలాగ శరీరం నిండా నిండి
అతడి కామంలో కవాటాలు తెరుచుకొని
ఆకారం ఏర్పరచుకొనడానికి
అవకాశం ఏర్పరచుకొన్నప్పుడే
ఏ వ్యక్తి జీవితకాలమైనా
తనకు తాను శ్రీరామ చుట్టుకొంటుంది!
తండ్రి తోనే కాదు తాతతోనే కాదు
ముత్తాతల మూలపురుషుడి కాలంతో

ఆది మానవుడు ఆవిర్భవించినతొలి గాద్దులతోనే
ప్రతివ్యక్తి జీవితం చిగురాలో
తొలి పద్దులో కాలం పడ్డవన్నమాట!

గారడీవాడి గమ్మత్తుల
పెట్టెలో ఉన్న పెట్టెలో ఉన్న పెట్టెలాగ
రానున్న కాలంలోనే రానున్న కాలంలోనే
జరిగిపోయిన జరుగుతున్న కాలాలున్నవి
ఆ గారడీవాడు తన నోట్లోంచి లాగుతున్న
రకరకాల రంగురంగుల ఏకాంత దారంలాగ
గాఢరాపిష్ట గంభీరమైన నిచిత్రకాలం
గారడీవాడెవరు? ఆరడిచేస్తా ఒంటరి?

ఊహాపెళ్ళి నంతిమేర ఉంటుంది కాలం
ఊహాలనీ, ఉసురులనీ తింటుంది కాలం
అది మనసు మత్స్యగన్నై వేసింది గాలం
మానవుడు చాన్నిట్టి [illegible] కరవాలం

[illegible] ఉనాళ్ళలో ఇట్టి పట్టలేనిది
[illegible] నాగారు ఇచ్చిన చిర్ర [illegible] కాలం
చరాచర [illegible] శ్రీమంతుడైన బంధువర్గం
మానవుడు మనవడి కిచ్చిన వారసత్వం [illegible]

కాలజ్ఞాన రహస్యం తెలుసుకొందికి
కావ్యాలు చదవాను. చదివాను తత్వం
కర్మ యోగులను దర్శించాను. చేశాను తపం
ఎత్తులకు ఎగిరాను. లోతులను శోధించాను
విఖ్యాత విచిత్ర కారుడు సల్వదార్ దాలీ
వేసిన ఆరవేసిన గడియారాలలో
చక్రం, పళ్ళలో చిక్కుకొన్న కాలం
నన్ను బెదిరించింది, కావ్యాలు నన్ను మరపించాయి
తత్వం తలకెక్కింది. తమస్సు బెడిసి కొట్టింది!

కాలం ఒక తేలని ప్రశ్న
కాలం ఒక తీరని తృష్ణ
విరామంలేదు విజ్ఞానానికి
సందేహం తీరదు వేదాంతికి
ఓటమి ఇసుక తిన్నెలలోనే ఓర్చుకొని
జిజ్ఞాస కారు శోలుతాడు మానవుడు
గండాలసుడి గుండాలలోనే ధైర్యంతో
పరిశోధనల స్టీమరు నడుపుతాడు మానవుడు
ప్రాణాలు పెట్రోలుగా పోస్తాడు
కాలానికి ఎదురీదుతాడు

యోపాం పుష్పం వేద యోపాం వేద అతడికి
శపిస్తున్న కాలం శాంతిస్తుంది
శపిస్తున్న కాలం లొంగుతుంది
ధార్మిక తరంగాలతో ధన బుణపక్షాలతో
పరమాణుధర్మాలతో పరిశోధనల సత్యాలతో
స్వీడను జయిస్తున్నాను స్పేసుని సాధిస్తున్నాను
మేధా శోధన నాళికలో కాలాన్ని పోసి
మండుతున్న గుండెలమీద మరగపెడతాను
మానవాళికి పనికొచ్చే ఫలితాలకోసం
పాటుపడతాను పాటుపడతాను

ఊహకందని ఊహల కీకారణ్యాలలో
కాలాన్ని పట్టి తెచ్చి రాటకేసి కట్టేస్తాను
మచ్చుకచేరు మన రథానికి కట్టేస్తాను
గడిచిపోయిన కాలంలో కరిగిపోయిన క్షణాలు
గట్టిపట్టు చేస్తాను దాన్ని పట్టుకొస్తాను
రానున్న కాలంలో దాగున్న విషఘటనల గుండెచప్పుళ్లు
విజ్ఞాన శాస్త్రాలతో తుత్తినియలు చేసి
వాటిపల్ల పరిణామం వాటిల్లకుండా చేస్తాను
వంకర టింకరగా పోయే వక్రమార్గ కాలప్రవాహంలో
పిట్టల కంకరరాళ్లు లేకుండా చూస్తాను
కాలాన్ని మీటు బానిసగా చేస్తాను
కళ్ళలో వ్యాధులు వెలిగిస్తాను
[illegible] స్వర్ణాదిక పాలపులు తీస్తాను.

(విజయవాడ [illegible] కేంద్రం ఉగాది కవి సమ్మేళనంలో ఆరుద్ర గానంచేసిన గేయం)

హైద్రాబాద్ రాష్ట్రంలో $2\frac{1}{2}$ లక్షలమంది నిరుద్యోగులు

ప్రభుత్వం తీసుకొనదగు తక్షణ చర్యల గురించి సూచనలు

హైద్రాబాద్‌లోనేడు 2½ లక్షలమంది నిరుద్యోగులున్నారనీ, రోజురోజు పరిశ్రమలన్నీ మూతపడిపోతున్నాయనీ హైద్రాబాద్ ట్రేడ్‌యూనియన్ నాయకులలో ఒకరైన శ్రీ మహేంద్ర ఈ వ్యాసంలో వివరించారు. ప్రభుత్వం ఇందుకు తీసుకొనదగు చర్యలనుకూడా సూచించారు. ఈ వ్యాసం ఇటీవల జరిగిన హైదరాబాద్ నిరుద్యోగ నివారణసభ సందర్భంలో ప్రచురింపబడింది.

దేశంలో నిరుద్యోగ ప్రమాదం గురించి నేను ప్రతీ రాజకీయ పక్షం హెచ్చరిక చేస్తున్నది. కడకు పంచవర్ష ప్రణాళికను సైతం నిరుద్యోగ ప్రమాద దృష్ట్యా సవరించవలసివచ్చింది. నిరుద్యోగము ఈనాడు ఒక హైద్రాబాదులోనే గాక దేశమంతటా కూడా వ్యాపించి ఉంది.

సోవియటు యూనియన్, చైనా, తూర్పు యూరప్ దేశాలలో తప్పితే మిగిలిన అన్ని దేశాల్లోను, ముఖ్యంగా వెనుకపడిన దేశాలన్నిటిలోను నిరుద్యోగం దిన దినం పెరిగిపోతోంది.

భారతదేశంలో నిరుద్యోగులసంఖ్య తెలిపే నికరమైన సంఖ్యలులేవు. 1951 జనాభా లెక్కలు తీసే సమయంలో నిరుద్యోగుల సంఖ్యకూడా లెక్కించాలని కోరినప్పటికి ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు.

గత యుద్ధానంతరం అనేకమంది సైనికులు లేదితిరి ఉద్యోగులు నిరుద్యోగులైయ్యారు. యుద్ధ కాలంలో తలెత్తిన చిన్నచిన్న పరిశ్రమలన్నీ పడిపోయాయి ఆర్థిక పారిశ్రామిక రంగాలలో ముడి పడిపోయిన వారి సంఖ్య పెరుగుదల కావచ్చింది. కాని ఉద్యోగఅవకాశాలు మాత్రం పెరగలేదు.

సంవత్సరం	జనాభా	ఆర్థికరంగం
1931	27కోట్లు 91లక్ష	12కో. 2ల.
1941	31 కో. 88 ల.	13కో. 41ల.
1951	36 కో. 13 ల.	15కో. 78ల.

పట్ట వాసుల సంఖ్య

1951	3 కోట్ల 10 లక్షలు
1941	4 ,, 4 ,,
1951	6 ,, 2 ,,

1951 జనాభావృత్తి సంఖ్యా వివరాలనుబట్టి వివిధ వృత్తులు పరిశ్రమలు, ఉద్యోగాలలో స్వయం పోషకంగా ఉన్నవారు 3 కోట్ల 24 లక్షలున్నారు. ఇందులో 11 లక్షల మంది యజమానులు 1 కోటి 48 లక్షలు పనివారు, ఒకకోటి 6 లక్షల మంది స్వతంత్రంగా పనిచేసి జీవిస్తున్న వారు ఉన్నారు.

యుద్ధానంతరం పాత పరిశ్రమల పడిపోవుట. కొత్తపరిశ్రమలు ఏర్పడక పోవటంతో నిరుద్యోగం మరింత వ్యాపించి పోయింది. బాపు 60లక్షల మంది భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలోనే వృత్తులు లేకుండా ఉన్నారని బ్రిటిష్ లేబర్‌పార్టీబ్యూరో ప్రకటించింది.

మనదేశపరిశ్రమలను ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలు - మార్కెట్, పెట్టుబడికొరతలే. విదేశ వస్తుసామగ్రి, మన దేశంలోని విదేశ కంపెనీ లున్నత్పత్తిచేసే సామాగ్రి మనదేశ పరిశ్రమలను దెబ్బ తీస్తున్నాయి. మనదేశంలో నిరుద్యోగ వ్యాప్తికి ప్రధాన కారణం యిదే.

హైద్రాబాద్ పరిస్థితి

హైద్రాబాదులో పరిశ్రమలు అసలే వెనుకబడి ఉండటంవలన, దారుణమైన భూస్వామిక దోపిడీ వ్యవస్థవలన నిరుద్యోగ పరిస్థితి మరింత తీవ్రంగాఉంది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో తల ఎత్తిన పరిశ్రమలు యుద్ధానంతరం కూలిపోనారంభించాయి. రిక్రైంచిమెంటు ప్రారంభమైంది. కాని మధ్యలో "స్వతంత్ర హైదరాబాద్" అనే నినాదంతో ఐక్యంలోకి చేర్చుకొనటంవలన నిరుద్యోగసంఖ్య కొంత తగ్గింది కాని పోలీసుచర్య అనంతరం ఆర్థికవ్యవస్థ చిన్నభిన్నమై నిరుద్యోగుల సంఖ్య మరింత పెరిగిపోయింది.

1951 జనభా లెక్కల ప్రకారం ఉద్యోగార్హత కలిగిన 75 లక్షల మంది లో మా 30 లక్షల మందికి కొంతవరకు పని లభ్యమైంది. 2 లక్షల మందికి ఎట్టిపనులు లభించక నిరుద్యోగులుగా ఉన్నారు. అయితే ఇందులో సగంపని సగం నిరుద్యోగం కల్గినవారి వారి సంఖ్య యిందులో కలపలేదు. గ్రామాలలో నేడు ఎక్కువ భాగం సగం పని ఉన్నవారే తప్ప పూర్తిపని ఉండనే వుండదు. అందు చేత ప్రస్తుతం హైద్రాబాదులో 2½ లక్షలమంది ఉన్నారనటంలో ఎట్టి అతిశయోక్తిలేదు.

ఇరవైనేల జనసంఖ్య పైబడిన పట్టణాల మొత్తం జనసంఖ్య 2 లక్షలు. అయితే యిందులో 2 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. సంవత్సరానికి కనీసం 95 వేలమంది ఉద్యోగార్హత కల్గినవారు పెరుగుతున్నారు. అంటే హైద్రాబాద్ నిరుద్యోగ పరిస్థితి యొక్క తీవ్రత అర్థం అవుతుంది.

అసంఖ్యాకమైన పారిశ్రామిక కార్మికులు, మధ్య తరగతి మేధావులు, చేతివృత్తిదారులు, కాయకష్టం చేసే వారుకూడా ఈ నిరుద్యోగ సైన్యంలో ఉన్నారు.

పారిశ్రామిక కార్మికవర్గం

1947 - 1953 సంవత్సరాల మధ్య బట్టలు, గనులు, సిమెంటు, పండదాగ, నూనె మిల్లులలో మొత్తం 20 వేల మంది నిరుద్యోగులయ్యారు. ఇంకా అనేక చేతి పరిశ్రమలపై ఆదారపడిన వారు కూడా నిరుద్యోగులయ్యారు. పరిశ్రమలు ఏవిధంగామూలుపడుతున్నాయో ఈ క్రింది అంకెలు చూస్తే తెలుస్తుంది.

	మూతపడిన ఫ్యాక్టరీలు	చెల్లించబడిన మూల ధనం
1949-50	32	19లక్ష 3 వేలు
1950-51	25	6 ,, 40 ,,
1951-52	12	9 ,, 50 ,,

రాష్ట్రంలోని పరిశ్రమలకు ముడిసరుకుల సరఫరాలో ఇబ్బందులవలన, పెట్టుబడి కొరతవలన, మేనేజిమెంటు అసమర్థతవలన, మార్కెట్ సౌకర్యాలు లేవందున, తీవ్రపోటీవలన విషమపరిస్థితి ఏర్పడుతున్నది.

మధ్యతరగతి

యుద్ధం ముగిసిన తరువాత యుద్ధ శాఖల్లోనుండి అనేకమంది మధ్యతరగతి వారు తగ్గించబడ్డారు. పోలీసుచర్య తరువాత హైద్రాబాద్ మిలిటరీనుండికూడా చాలమంది తగ్గించబడ్డారు. ప్రభుత్వ పోలీసుశాఖ, జాగీర్లు పాయగాలనుండి ఎంతోమంది తగ్గించబడ్డారు. మాజీసైనికులే 31 వేలమంది, ఇతరులు 24వేలమంది, (సివిల్ సప్లైయి శాఖనుండి రిట్రెంచ్ చేయబడుతున్నవారు 5 వేలు మినహాయించి) మొత్తం ప్రభుత్వ శాఖలలో, జాగీర్లనుండి 60 వేల మంది వారు నిరుద్యోగులయ్యారు. ఇందులో ఘన్న 10 వేలమంది మేధావివర్గంనుండి వచ్చిన వారు.

చేతివృత్తి దారులు

హైద్రాబాదులో 1951 లెక్కల ప్రకారం 221,697 గృహ పరిశ్రమ కేంద్రాలలో మొత్తం 24½ లక్షలమంది జీవించుతున్నారు ఇన్ని లక్షలమందిలో ఇపుడు ఎంతమంది నిరుద్యోగులయ్యారో లెక్కలు లేనందున అంచనా వేయటం అసాధ్యం అయినా, చేనేత పరిశ్రమ కులపరిస్థితిని కొంచెం పరిశీలించితే చేతి పరిశ్రమదారుల విషమ పరిస్థితి అర్థం అవుతుంది.

1950-51 లెక్కల ప్రకారం 21 లక్షల 99 వేల మగ్గాలకుగాను 1 లక్షా 48 వేల 652 మగ్గాలకుమాత్రమే నూలు కాగ్గులు యివ్వబడినాయి. ఇందుకు ఇవ్వవలసిన 4500 చేళ్ళమూలలోను 4వేల మందికుమాత్రమే యివ్వబడింది. అంటే నూటికి 60 వంతులు మగ్గాలు పనిలేకుండానే ఉండిపోయినాయి. ఇవి కాగా ఎన్ని వేలమంది డీడీ, లేసు, అటు వస్త్రుల కాగ్గిడులు నిరుద్యోగులైయ్యారో లెక్కలేదు.

గ్రామాలలో నిరుద్యోగం

గ్రామాలలోని నిరుద్యోగ పరిస్థితి గురించిన లెక్కలుసేకరించగా ఇటీవల భూములుండి పెద్దరైతుల తొలగించబడిన కౌలుదార్లు అసంఖ్యాకంగా నిరుద్యోగులైన సంగతి గుర్తించుకోవాలి.

అంతేకాక పాలకులు లాభకరమైన భూమి 1950 - 51 లో 9 లక్షల 96 వేల నుండి 45 లక్షల 16 వేలకు పెరిగింది. పీనుభూములు త్రవ్వకపట్టి సాగులోకి భూముల సంఖ్య ఏ మాత్రం పెరగలేదు. పట్టా చేతిలోని వేలాది గ్రామీణ ప్రజలు పట్టణాల కెగ్రామాలు వస్తున్నారు. పట్టణంలోనే జీవనాధారాలు పడిపోయి ఉండడంచేత మీకందరు వచ్చిరకోవడానికి వెనుక నుస్లుతున్నారు.

పూర్తిపనుల పరిస్థితి

పూర్తిగ నిరుద్యోగులైన వారితో బాటు వారానికి రెండు మూడురోజులు తప్పితే పూర్తి పనిపాటలు లేనివారు అసంఖ్యాకంగా ఉన్నారు. అక్కడ హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలోనే సుమారు 10 వేలమంది కాపీ పని వారు ఇదే స్థితిలో ఉన్నారు. మీయాన వేలాది రోజు కూలీలు చేతిపనులవారు పూర్తి పనులేక సగం నిరుద్యోగులుగా ఉన్నారు.

నిరుద్యోగ పరిణామం

నిరుద్యోగం మొత్తం సమాజానికి అంతకీవ్యాపించే అంటువ్యాధులాంటిది. కుటుంబంలో నిరుద్యోగుల సంఖ్య పెరగటంతో కుటుంబ ఆదాయం పడిపోయింది. పస్టికమైన తిండిలేక పోవటంతో అనారోగ్యాలు హెచ్చిపోతున్నాయి.

1953 లో దాచిపుర సూర్పు టాక్టరులోనే దాదాపు 800 మంది క్షయరోగులు వచ్చిచేరారు. ఇందులో 300 మంది గృహిణులు, 200 మంది గుమాస్తాలు, 200 మంది కార్మికులు, 100 మంది పిల్లలుఉన్నారు.

తీవ్రనేరాలు తగ్గిపోయి జబ్బులు ఎక్కువై పోయాయి. జతరకోశంలో వ్రణాలు (గాస్ట్రిక్ అల్సర్) నిస్సాన మైనతిండి లభితంగా ఎక్కువై పోతున్నాయి.

నిరాశ నిస్పృహల వలన ఆత్మహత్యలు ఎక్కువై పోతున్నాయి.

నిరుద్యోగవ్యాప్తి, ఉద్యోగంలో ఉన్నవానికూడా అనేక యిక్కట్లకు గురిచేస్తున్నది. జీతాలతగ్గి, పనిభారం హెచ్చింపు, సర్వసామాన్యం అయినాయి. కావంటే పనులలోండి తప్పుకోనుంటున్నారు యువకులు. నిరుద్యోగవ్యాప్తితో ప్రజలు లొంగుబాటు శక్తి పడిపోయింది. లభితంగా ఫ్యాక్టరీల మూసివేతలు, నిరుద్యోగం మరింత పెరగటం సంభవించు తున్నది.

పరిశ్రమలను అభివృద్ధి చేయటం ఒక్కటే ఈవిషమసమస్యకున్న ఏకైక పరిష్కారమార్గం. ఇందుకు అనేక సూచనలు సిద్ధంగా ఉన్నాయి. కాని ప్రభుత్వం అందుకు ఎంతమాత్రం సంసిద్ధం కావటంలేదు. పరిశ్రమలు ఏమాత్రం అభివృద్ధి పొందాలన్నా ముమ్మరంగ దేశీయపరిశ్రమలు ప్రభుత్వం రక్షణ యివ్వాలి. దేశీయ పరిశ్రమలనుత్తేజపరచు విదేశీయ పెట్టుబడులు నాలిపివేయకుండా గట్టిచర్య తీసుకోవాలి. అవగాహనదేశాన్ని సామ్రాజ్యవాదుల ఆధీనం నుండి రక్షించాలి. ప్రజల ఆదాయం చాల తక్కువగ ఉండటంచేత అందు గోనశక్తి తగ్గిపోతూనే ఉంది. అందుచే ప్రజలు జీవనస్థాయిని పెంచుటకు ముమ్మరంగ దేశంలోని భూస్వామ్య విధానాన్ని గద్దుచేయాలి. అప్పుడే పెద్దరైతుల పరిశ్రమలు అభివృద్ధి చేయ వీలవుతుంది. భూస్వామ్య వ్యవస్థను గద్దుచేయనిదే ఎన్ని ప్రణాళికలు రచించినా ఏమీ ప్రయోజనం లేదు.

తాత్కాలిక చర్య

నిరుద్యోగ నివారణకు ప్రభుత్వం తీసుకొనవలసిన తాత్కాలిక చర్యలు చాల ఉన్నాయి.

మొదటిది: ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలను ఎక్కువచేసి నిరుద్యోగుల నికర సంఖ్యలు ముందు తీయించాలి. ఇందుకు ప్రభుత్వంనుండే చొరవ రావలసి ఉంటుంది. మున్సిపాలిటీలు కూడా నిరుద్యోగుల జాబితాలు తయారు చేయాలి. (2) నిరుద్యోగ భృతిగా రోజుకు రు 91- ఉచితరేషన్లు యివ్వాలి కనీసం అ. భా. రే. యూనియన్ కాంగ్రెసు కోరింది. ఇది ఆచరణలో వచ్చేవరకు కనీసం తిండి గింజలు ధరలు తగ్గించి రూపాయికి 6 శేర్ల జోవార్, 4 శేర్ల బియ్యం చొప్పున అయినా యిప్పించాలి. (3) కార్మిక నివాసాల పునర్నిర్మాణం. (4) ఇతోధిక నీటి సౌకర్యం, మురుగుకాల్వల నిర్మాణం ద్వారా పనులు (5) పట్టణాల్లో వయోజన విద్యా కేంద్రాలు; ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా పల్లెటూళ్లలో ప్రాథమిక పాఠశాలలు (6) వైద్య సౌకర్యాలు. (7) చేతివృత్తులకు సబ్సిడీలు - ఏవుగా ముడి సరుకుల సరఫరా ప్రభుత్వ బాధ్యతలు (8) వాయిదా పద్ధతులపై తీర్పుకు విధంగా నగ్గాల సరఫరా. (9) ప్రభుత్వ శాఖలనుండి తొలగింపబడిన వారికి పోస్టాఫీసు, టెలిగ్రాఫ్ మరియు కేంద్ర శాఖలలో ప్రధాన స్థానాలు యివ్వాలి. (10) ఏ ప్రభుత్వ శాఖనుండి ఎవరిని తొలగించేయరాదు. ఫ్యాక్టరీలనుండి కార్మికులను తొలగించకుండా నిషేధించాలి. (11) సైల్వేగోడ్డు రవాణా సౌకర్యాలు (12) మైనర్ ఇరిగేషను పనులు (13) స్థానిక పరిశ్రమలనుండే ప్రభుత్వ అవసరాలను కొనుగోలు (14) వరంగల్, గోదావరి, తుంగభద్ర ప్రాజెక్టుల సత్వర నిర్మాణం (15) జీవితావసర వస్తువుల ధరలను నూటికి 30 వంతులు తగ్గింపు.

ప్రభుత్వం ఈ కనీస కార్యక్రమాలను నిర్వహించాలంటే నేడు పోలీసు శాఖకు, పరిపాలన శాఖకు చేస్తున్న విపరీత వ్యయం తగ్గించాలి. పెద్ద ఉద్యోగుల జీతాలు తగ్గించాలి. అంతేకాని క్రింది ఉద్యోగులను తగ్గించరాదు. పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఖర్చు పెట్టవలసిన డబ్బులో ఇంతవరకు నూటికి 60 వంతులు మాత్రమే ఖర్చుపెట్టారు. కేటాయించిన మొత్తాలు ఖర్చు అవకుండా ఉండిపోవటం ఎప్పుడూ మామూలే, అంతేకాక ఎక్కువఆదాయం కల్గినవారి మీద ఎక్కువ పన్నులు విధించుట ద్వారాను జైజాముకు, జాగీర్దారులకు యిచ్చే భరణాలను నిలిపివేయుటద్వారా నేడు పరిశ్రమలు పునరుజ్జీవింప జేయడానికి, నిరుద్యోగ నివారణకు చక్కని మార్గం ఏర్పడుతుంది.

ఇందుకు ప్రజలు బ్రహ్మాండమైన ఐక్య ఉద్యమాలను నిర్మించాలి.

శ్రీ కె. ఎల్. మహేంద్ర

దేవాలయ యినాము భూములు

పేద రైతుకూలీలకు శాశ్వత పట్టాలిచ్చి రాబడిని పెంపొందించాలని సూచన

ఆంధ్రదేశంలోనున్న లక్షలు ఎకరాలు దేవాలయ యినాము భూములు సేవ్యంచేస్తున్న రైతులకుగాని, భూములులేని రైతు కూలీలకుగాని శాశ్వత పట్టాలిచ్చినచో భూములు బాగుపడి దేవాలయ ధర్మాలయాల ఆదాయం పెరిగే అవకాశమున్నదని విజయవాడ ప్రముఖ న్యాయవాది శ్రీ అరెకపూడి రామనాథంగారు యీ దిగువ వ్యాసంలో వివరించారు.

దేవాలయంకాని గ్రామంలేని, యినాము భూములుకాని దేవాలయంగాని సాధారణంగా వుండవు. దేవాలయముల ఆధీనములో యెన్ని లక్షల యకరాలభూమి ఆంధ్ర దేశములో వున్నదో వూహించటానికే వీలులేకుండా ఉన్నది. సంపూర్ణ అగ్రహారాలు మొదలుకొని చిన్న చిన్న యినామభూముల వరకు పూర్వం దేవాలయాలకు దఖలు పర్చబడినవి. దబ్బుతో హెచ్చుగా అవసరంలేని రోజుల్లో ధాన్యం మారకం విరివిగా అమల్లోవున్న రోజుల్లో పూర్వీకులు భూములపై వచ్చు అయిదేళ్లను దేవాలయాలకు, ధర్మాలయాల పోషణార్థం బాగు చేయుట గూడా అరుదే.

యినాములుగా ఉదారంగా యిచ్చి యున్నారు. అట్టి యీ నాములపై శిస్తును గూడ గవర్నమెంటువారు తగ్గించివేయటంవలన బహుళ కొలదిశిస్తు మాత్రమే వసూలు చేయబడుచున్నది.

అయితే చాలా సంవత్సరముల నుండి దేవాలయ, ధర్మాలయాల భూముల పరిస్థితి బహు విపరీతకరంగా తేలింది. దేవాలయాల భూములు పరంపరాల నుండి సేవ్యము చేసుకొన్న రైతులున్నారు. శాశ్వతాధికారంగా సేవ్యము చేసుకొనే రైతులు కూడా ఉన్నారు. దేవాలయ చట్టం వచ్చిన తరువాత సాధారణంగా 3 మొదలు 5 సంవత్సరాలవరకు యీ భూములు కవులుకు యివ్వబడుతూ ఉన్నవి. అయితే యిట్టి యీనాము భూములపై దేవాలయాలకు, ధర్మాలయాలకు వచ్చే అయిదేళ్ల బహు స్వల్పం.

దేవాలయాల భూముల హీన స్థితి

గ్రామాలలో అతికొద్ది భూములకు యీ నామములుగా యిచ్చి యున్నారు. అట్టి యీ నాములపై శిస్తు

లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని సప్లయి చేయగల
మాచ్‌ఖుండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు

నిర్మాణం పూర్తి అయ్యేసరికి రు. 14 కోట్లఖర్చు

ఆంధ్ర దేశం [illegible] జల విద్యుత్ కేంద్రాలలో మాచ్‌ఖుండ్ ప్రాజెక్టు ఉద్దేశింపబడింది. విశాఖపట్నానికి గోడ్డు మీద 125 మైళ్ళదూరంలో యీ ప్రాజెక్టు ప్రదేశం ఉంది. ప్రభుత్వ అంచనాలను బట్టి దీన్నుంచి 1,02,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తీయవచ్చు. మొదటి దశలో ఒక్కొక్కదానికి 17 వేల కిలోవాట్ల శక్తిగల మూడు ఇవి 1956 ప్రారంభంలో పని ప్రారంభించగలవని భావింపబడుతోంది. దీని ద్వారా శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోని సిమెంటు పరిశ్రమకు



పెన్‌స్టాక్ పైప్సు లోడింగ్



మాచ్‌ఖుండ్ హైడ్రో ఎలక్ట్రిక్ పవరుహౌస్

డాము ముందు భాగం

నిర్మాణం చాలాపు పూర్తికావస్తున్నది. గోదావరికి ఉపనదిగా ఉన్న మాచ్‌ఖుండ్‌కు దుడుమా వద్ద యేర్పడ్డ జలాశయం నిర్మాణం పూర్తి అయ్యేసరికి రు. 14 కోట్ల ఖర్చు కానున్నది. 10 సంవత్సరాలమీద ఈ ఖర్చు రు. 14 కోట్ల 55 లక్షలకు పెరగవచ్చును.

మాచ్‌ఖుండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుని నిర్మాణము వ్యాగారావిశాఖపట్నం జిల్లా [illegible] పశ్చిమ, విశాఖపట్నం – తూర్పు గోదావరి – కృష్ణా జిల్లాలలోని పంచదార పరిశ్రమకు, కృష్ణా, గుంటూరుజిల్లాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయవచ్చు. దీని నిర్మాణానికి రు. 12 కోట్ల 33 లక్షలు ఖర్చుకాగల గుంటూరు జిల్లాలోని పొగాకు ప్రోసెసింగ్ పరిశ్రమకు చౌకగా జలవిద్యుచ్ఛక్తి లభిస్తుంది. కొత్త పరిశ్రమలకేగాక మాచ్‌ఖుండ్ ప్రాజెక్టునుంచి సప్లయిలు అభివృద్ధి చెందటానికవకాశ మేర్పడుతుంది.

అంతేగాక, 1955 నుంచి మాచ్‌ఖుండ్ ప్రాజెక్టునుంచి సప్లయిలు ప్రారంభమయితే గ్రామసీమలలో వ్యవసాయాభివృద్ధికికూడ విద్యుచ్ఛక్తిని అందజేయడం సులభమవుతుంది.



జలపుట్ డామ్ త్రవ్వకం

అణుబాంబు నిషేధానికై పలుమార్లు సోవియట్ ప్రతిపాదనలు

పశ్చిమరాజ్యాలతిరస్కృతి: సామ్రాజ్యవాదులఉన్మత్తత

హైడ్రోజనుబాంబు ప్రయోగంపట్ల వివిధదేశాలలో తీవ్రనిరసన

ప్రజా వినాశకరమైన సర్వమారణాయుధాలను వెనువెంటనే నిషేధించి తీరాలని సోవియటు రష్యా ఏనాటినుంచో పదేపదే పశ్చిమ రాజ్యాలకు ప్రతిపాదిస్తూ వస్తున్నది. 1946 సం॥ నుంచీ సోవియటు యూనియను ఇందు విషయమై పట్టుబడుతూ వస్తోంది.

జూన్ 1946 : అణు బాంబులను నిషేధించి అణుశక్తిని అంతర్జాతీయ అధిపత్యంలో వుంచాలని సోవియటు ప్రప్రథమంగా ప్రతిపాదించింది. కాని యీ ప్రతిపాదన తిరస్కరింపబడింది.

జూన్ 1947 : అణుశక్తి పథకాలను పరిశీలించేందుకు తనిఖీ చేసేందుకు అంతర్జాతీయ నిఘాలో వుంచేందుకు సోవియటు ప్రతిపాదన; తిరిగి యీ ప్రతిపాదనను పశ్చిమ రాజ్యాలు తిరస్కరించాయి.

సెప్టెంబరు 1947 : అణు బాంబును నిషేధించాలని గతంలో మిత్రరాజ్య సమితి చేసిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టవలెనని సోవియటు కావించిన తీర్మానానికి పశ్చిమరాజ్యాలు తమ విముఖతను ప్రకటించాయి.

జూన్ 1948 : ఐక్యరాజ్య సమితి నెలకొల్పిన అణుశక్తి సంఘాన్ని రద్దుచేసేందుకు అమెరికా కావించిన ప్రయత్నాలను కుట్రలను సోవియటు రష్యా ఓడించింది.

అక్టోబరు 1948 : అణుబాంబులను అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద వుంచాలనీ, తక్షణమే వీటిని నిషేధించాలని సోవియటు రష్యా సూచించగా తిరిగి యీప్రతిపాదనలను పశ్చిమరాజ్యాలు కూటమి ససేమిరా వీలులేదనీ త్రోసిపుచ్చినది.

ఫిబ్రవరి 1949 : 49 సం॥ జూన్ మొదటి తేదీలోపున అణుబాంబులను నిషేధించాలని వీటిని అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద వుంచాలని మళ్ళీ ఒక మారు సోవియటురష్యా పట్టుపట్టింది. ప్రపంచ శాంతిస్థాపనకై కావించబడిన యీ ప్రతిపాదనను సైతం పశ్చిమ రాజ్యాలు తిరస్కరించాయి.

సెప్టెంబరు 49 : సోవియటు అణు బాంబు యింకనూ యిదే ప్రతిపాదనను చేయడం మళ్ళీ తిరస్కరించడం ప్రపంచ ప్రజలకు తెలిసిన సంగతే.

నవంబరు 50 : ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశంలో విషినిస్కీ సోవియటు ప్రతిపాదనలను సూచింపగా తిరిగి తిరస్కరింపబడ్డాయి.

డిసెంబరు 51 : అణు బాంబులను నిషేధించాలనే సోవియటు ప్రతిపాదనలను పశ్చిమ రాజ్యాలచే తిరస్కృతి.

నాటినుంచీ నేటివరకూ ఐక్యరాజ్య సమితి ప్రతీ సమావేశంలోనూ సోవియటు శాంతిప్రతిపాదనలు తిరస్కరింపబడుతూనే వస్తున్నాయి. గత సంవత్సరం నవంబరు 25 వ తేదీన మిత్రరాజ్య సమితి రాజకీయ కమిటీలో ప్రజా విధ్వంసక అణు బాంబులను హైడ్రోజను బాంబులను నిషేధించి తీరాలని సోవియటుప్రతిపాదించింది. ఈప్రతిపాదనను ఓటుకు పెట్టగా ఓటింగులో 14 గురు పాల్గొనలేదు. 12 ఓట్లు సోవియటు తీర్మానానికి ప్రతికూలంగాను 5 ఓట్లు అనుకూలంగానూ వచ్చాయి. తీర్మానాన్ని పశ్చిమ రాజ్య కూటమి ఓడించింది.

ఐక్యరాజ్యసమితి సమావేశాలలోనే కాక, అనేక తదితర సమావేశాలలో మారణాయుధాలను నిషేధించాలనే తన తీర్మానాన్ని సోవియటు రష్యా ప్రతిపాదిస్తూ వచ్చింది. కాని శాంతి కాముక సోవియటు రష్యా ప్రతిపాదనలను పశ్చిమ రాజ్యాలు పెడచెవిని పెట్టాయి.

సామ్రాజ్యవాదుల ఉన్మత్తత

డిసెంబరు 8 వ తేదీన అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు పంపిన సందేశంలో సోవియట్ రష్యా యిలా పేర్కొంది: "అణుబాంబు యుద్ధప్రమాదాలకు వినాశనానికి గురికాకుండా మానవజాతిని రక్షించాలని సోవియట్ రష్యా తిరిగి తన శాంతి ప్రతిపాదనలను వినయ విధేయతలను ఇప్పుడైనా మనం శంకించవద్దా?

బడ్జెటులో శాంక్షనైన ధనం

1953-54 లో రక్షణశాఖపై పెట్టబడి ఖర్చుల నిమిత్తం కేటాయింపబడిన రు. 15 కోట్లలో రు. 10 కోట్ల 36 లక్షలు మాత్రమే ఖర్చుచేయబడినవనీ, అంతకు క్రిందటి సంవత్సరం కూడా రు. 17 కోట్లలో రు. 13 కోట్ల 71 లక్షలు మాత్రమే ఖర్చుచేయ బడిందనీ శ్రీమతి రేణు చక్రవర్తి స్పష్టంచేసింది.

మన దేశంలో రక్షణ పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం మెండుగా ఉండగా, ఇందుకై పార్లమెంటు ఏటా కొంతధనం శాంక్షన్ చేస్తూంటే, బ్రిటిష్ సలహాదార్లు పుణ్యమా అంటూ ఆ ధనాన్ని మనం వినియోగించుకోలేకుండా పోతున్నాం. బ్రిటిష్ దిగుమతుల మీదనే ఎక్కువగా ఆధారపడుతున్నాం.

ప్రజల ధనాన్ని యీ విధంగా విదేశాలలో ఖర్చుచేసే పద్ధతి ఆడిట్ రిపోర్టులో తీవ్రవిమర్శలకు గురియైంది. మనకు కావలసిన సామగ్రి అంతా మన దేశంలోనే తయారు అయేటట్లుచూడాలని సిఫార్సు చేసింది

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఈ బ్రిటిష్ ఆఫీసర్ల కార్యకలాపాలను ఒకవంక కనిపెట్టవలసిన అవసరం వుంటేయు నాడుంది. ముఖ్యంగా పోర్ట్-ఆఫ్ అమెరికా నౌకాశ్రయం బ్రిటన్ పూర్తిగా బలపరుస్తున్నప్పుడు కాశ్మీర్ విషయంలో బ్రిటన్ పాత్ర ఎట్టిదో తెలుసుకున్న తర్వాత బ్రిటిషు సలహాదార్లను మరింత అనుమానించాలి.

ముందు ముందు అమెరికా వీరుగా క్రమణ పాయికైనాగనివ్వను, ఆచార్యుడు బ్రిటన్ బలపరుస్తూన్న ప్రభుత్వం యీ బ్రిటిష్ ఆఫీసర్లు నిజంగా మనదేశానికి వినయ విధేయతలతో సేవ చేస్తారని నెహ్రూ హామీ యిస్తారా?

మన దేశరక్షణ పరిశ్రమ

(మూడవ పేజీ తరువాయి)

లను కొనియాడిన నెహ్రూకు ఇవన్నీ తెలుసా?

పాతమాటలకు కొత్త అర్థాలు!

గత పార్లమెంటు సమావేశంలో ఒక సభ్యుడు ఒకానొక కర్మాగారంలో తయారైన రైఫిలు బ్రిటనుకు పంపుడి నిరాకరింపబడిన మాట నిజమేనా అని ప్రశ్నించాడు. దీనికి శ్రీ త్యాగి, నెహ్రూ సమాధానంచెబుతూ "తనఖీ" కోసమే అది పంపబడిందన్నారు.

ఈ రైఫిలు తయారు చేసిన కర్మాగారం ఒక బ్రిటిష్ ఆఫీసరు సలహాక్రింద నడుస్తూ ఉండేది. ఏ కంపెనీ అయితే ఆ నాడు మన రైఫిలును "తనిఖీ" చేసిందో ఆ కంపెనీ నుంచే మన మీ నాడు రైఫిళ్ళను దిగుమతి చేసుకొంటున్నాం.

ఇదెక్కడి వినయ విధేయతో!

దుర్వ్యయం: కార్మికుల నిరుద్యోగం

బ్రిటన్‌లో రక్షణ పరిశ్రమలు ఆయుధాలు, మందుగుండు సామగ్రితోనే కాక మామూలు రోజుల్లో జీవితావసర వస్తువులనుకూడా తయారు చేయగలవు. అలాంటిచోట్లు వాటిలోఉన్నాయి. కాని మనదేశంలో అలాంటి అవకాశం లేకపోవడం ధనం విపరీతంగా ఖర్చు అవుతోంది; కార్మికులు రిట్రెంచి చేయబడుతున్నారు.

మంత్రిత్వశాఖమీద వచ్చిన ఒత్తిడి ఫలితంగా, భారత ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీలలో జీవితావసర వస్తువులు తయారయే మార్గాలను సూచించవలసిందని బ్రిటిష్ సలహాదార్లను ఆదేశించింది. వారు కొన్ని స్కీములు తయారుచేశారు. వాటి నమలు జరపడానికి అనేకకోట్ల రూపాయలు కావాలి. ప్రభుత్వం వాడలిపోయి, తన ఉద్దేశాన్ని వదులుకుంది.

బ్రిటిష్ సలహాదార్లు అందవలసిన వసతులు పొందకపోవడం పరిశీలించిన వారెవ్వరూ లేరు!

ఇది మన రక్షణ పరిశ్రమను తూట్లు పొడవడం కాదా? బ్రిటిష్ సలహాదార్ల నెహ్రూ హామీ యిస్తారా?

హైదరాబాద్, విజయవాడ, మద్రాసు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన

నవరత్న కల్ప

కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు. వారిని దిగువ చోట్ల చూడండి
లాజ్ మహల్ హోటల్; 88 ఆక్సుఫర్డు వీధి, సికింద్రాబాద్, ఫోన్ : 7474
ప్రతినెల 10 మధ్యాహ్నం. 11 తేదీలలో
వెల్‌కమ్ హోటల్ : సుమతి బిల్డింగ్; గాంధినగర్, విజయవాడ-2 ఫోన్ :286
ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసిడర్ హోటల్: 151, మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్ : 86923.
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు నేరుగా సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు
సా॥ 4 నుండి రా॥ 7-30 వరకు
సంప్రదించండి
పై షెడ్యూలు గమనించి ఆరితేరినవారి వైద్య సలహాను తీసుకోండి.
నవరత్న కల్ప వాడండి.
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
దిగువ జబ్బులకు ఆమోఘ నివారణి:
గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.
ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.
ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, ఉడకమండలం, పాట్నాయం, క్వెట్టా, రాజమండ్రి, కాకినాడ, ఆంధ్ర మరియు ఇతర ప్రధాన నగరములలో ప్రయాణిస్తుంటాము.
Manager.
NAVARATNA HALL OF HEALTH SOCIETY
Julian ul City, (India).
Grams : Navratna. — Phone: 401

హ్యాండ్ పైప్



ప్రపంచ దేశాల నిరసన

ప్రపంచ వినాశకరమైన హైడ్రోజను ప్రయోగాలపట్ల అమెరికను రాక్షస కృత్యాలపట్ల ప్రపంచ దేశాల ప్రజలకు ఎంతో క్రోధం కలుగుతున్నది. ప్రఖ్యాత విజ్ఞానవేత్త జూలియటుక్యూరీ మార్చి 27 న నొక ప్రకటన చేస్తూ హైడ్రోజను బాంబులను వెంటనే నిషేధించాలని కోరాడు. మార్షల్ దీవులలో జరిగినటువంటి ప్రయోగాలిక ముందు జరగరాదనీ, మహాపరాధకరమైన హైడ్రోజను బాంబులను నిషేధించేందుకు వెంటనే అగ్రరాజ్య సమావేశం అత్యవసరంగా జరగాలని ఆయన విజ్ఞప్తిచేశాడు.

మిత్రరాజ్య సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ మార్చి 29న న్యూఢిల్లీనుంచి ఒక విజ్ఞప్తి కావిస్తూ అణుబాంబుల ఉత్పత్తిని నిలుపుదలచేసి ప్రస్తుత ప్రపంచ వాతావరణాన్ని శాంతిమయంచేయాలని నుడివింది.

అమెరికన్ హైడ్రోజన్ బాంబు ప్రయోగంవలన జపానుప్రజలలో చెప్పలేని క్రోధం కలిగింది. భూకంపమందాలకు గురి అయిన 23 గురు జాలరివారికి నష్టపరిహారం అమెరికా చెల్లించాలని, వెనువెంటనే అణుబాంబులను ప్రమాదకరమైన ఆయుధాలను నిషేధించాలని వారు కోరుతున్నారు. హైడ్రోజన్ ప్రయోగ ఫలితంగా గాయపడ్డ ఒకజపాన్ జాలరి "సోడియం ఎండవలన ఈ ప్రమాదకర ఆయుధాలనునిషేధించాలనిప్రతిపాదిస్తున్నారో మాకిపుడు అవగతమైంది. తిరిగిరాని ప్రపంచ ప్రజానీకంతో కలసి మేము అణ్వస్త్రాల నిషేధానికి పాటుపడతాము" అన్నాడు.

జపానులో

8 లక్షల పద్నాలుగు వేల జపాను కార్మిక సమాఖ్య అణుఅస్త్రాలను నిషేధించాలని, అందుకో ప్రపంచదేశాల ప్రజా [illegible] కావించాలని పిలుపు ప్రకటించింది. జపానులోని శాంతి సంఘాలు తరతర ప్రజాసంఘాలు ఈ బాంబులను నిషేధించాలనే ఆందోళన ప్రారంభించాయి. ఇందుకోసం ప్రజల సంతకాలను సేకరిస్తున్నాయి. కన్సర్వేటివు పార్టీలు, సైతం, తుదకు యోషిడా, లిబరల్ పార్టీకూడా అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించడం పనికిరాదని ప్రకటిస్తున్నాయి.

మూర్ప్రాచ్య దేశాలలోని ప్రజలు యిదేవాంఛను వ్యక్తం చేస్తున్నారు. భారతదేశ ప్రధాని నెహ్రూ మార్చి 29 ఒక ప్రకటనను కావిస్తూ ఆటంబాంబులను వెనువెంటనే నిషేధించాలని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా లేబరు పార్టీ నాయకుడు హెచ్‌వి ఇవాట్ అన్నిదేశాల అణు ఆయుధాలను అదుపులోపెట్టి తీరక తప్పదన్నాడు.

జనీవాసమావేశంలో

ప్రపంచదేశాల ప్రజలను బెదరించి తన ప్రయోజనాలను సాధించాలని అమెరికా ప్రయత్నిస్తోందని, అందుకోసం ముందే తన బల ప్రదర్శనం కావించిందని బర్మా శాంతి సంఘం స్పష్టీకరించింది. ప్రపంచ శాంతికీ ప్రమాదకర ఆయుధాలు ముప్పు తేగలవని అమెరికన్ సామ్రాజ్యవాదుల పథకాలను విఫలం చేయాలని పిలుపు యిచ్చింది.

ఇంగ్లండులో

ఇంగ్లండులోని ప్రజలు ఈ హైడ్రోజనుబాంబు ప్రయోగం పట్ల ఆందోళన చెందుతున్నారు. కాంటర్బరీ ఆర్చిబిషప్ జాన్సన్ అమెరికను దుష్టచర్యలను ఖండిస్తూ క్రైస్తవ మతానుయాయులకు ప్రపంచదేశాల శాంతి కాముక ప్రజలందరికీ యిది వొకసవాలు వంటిదని అమెరికనుల బాంబు ప్రయోగాలను నిరసించాడు.

మార్చి 30 న పార్లమెంటు సమావేశంలో లేబరుపార్టీ నాయకులు అమెరికా హైడ్రోజన్ బాంబుప్రయోగం బ్రిటనుకు ప్రమాదం తేగలదని పేర్కొన్నారు. ఆసాయంకాలమే పార్లమెంటులోని 32 లేబరు పార్టీ సభ్యులు యికముందు యిట్టి ప్రయోగాలు జరగనీయరాదని పేర్కొంటూ వొక విజ్ఞప్తి పత్రాన్ని తమ ప్రభుత్వానికి సమర్పించారు. అమెరికను ప్రాంతంలో కాకుండా వారి అధీనంలోని ఇతర ప్రాంతాలలో అమెరికా హైడ్రోజన్ బాంబును ప్రేల్చి చూడడం లేబరుపార్టీ సభ్యులు గర్హించారు.

ఆస్ట్రేలియాలో

ఆస్ట్రేలియా జాతీయ శాంతి కమిటీ జపాను జాతీయ శాంతి కౌన్సిలుకొక తంతిని పంపుతూ అమెరికా చర్యలను నిరసిస్తూ ప్రమాదానికిగురిఅయిన జపాన్ జాలరులకు సానుభూతిని అందచేసింది. ప్రమాదకరమైన అన్ని ఆయుధాలను వెనువెంటనే నిషేధించాలని యిందుకోసం ప్రపంచ మంతటా జరిగే ఆందోళనలో ఆస్ట్రేలియా ప్రజలు పాల్గొనగలరని శాంతిసంఘం ప్రకటించింది.

అమెరికా

అమెరికా [illegible] నివాసమావేశంలో హైడ్రోజన్ బాంబు అనే [illegible] తేలికపాటి [illegible] ఎంతో ప్రమాదం వాటిల్లింది. మార్చి మొదటి తేదీన ప్రయోగించిన హైడ్రోజనుబాంబు భీభత్సానికి "పుకూర్యు మరు నెం-5" అనే జపాను పడవలోని 23 గురు జపాను జాలరులు తీవ్రప్రమాదాలకు గురిఅయ్యారు. పరాయి దేశపు మనుషుల ప్రాణాలంటే గడ్డిపోచలకంటే హీనంగా పరిగణిస్తున్న అమెరికా తనకు హైడ్రోజను బాంబులు మొదలైన మారణాయుధ శక్తికలదని ప్రచారం చేసుకుంటున్నది. తాను హైడ్రోజన్ బాంబును ప్రయోగించే ప్రాంతాన్ని కొన్ని వేల మైళ్ళవరకు అదుపులో పెట్టుకున్నామని, ఆ ప్రాంతంలో ఎవరినీ మసలనీయలేదని వారి స్వేచ్ఛకు ఆటంకం కలిగించామనే సిగ్గయినా లేకుండా జంకూ గొంకూ లేకుండా నిర్లజ్జగా ప్రకటిస్తోంది. ఈ విధంగా అమెరికనులు చెండవసారి ప్రయోగంలో తమ అదుపులో పెట్టుకున్న ప్రాంతం, మొదటి ప్రాంతంకంటే ఆరు రెట్లు హెచ్చు అని జపాన్ వార్తాసంస్థ ప్రకటనవల్ల తెలుస్తోంది.

ప్రపంచ దేశాల నిరసన

ప్రపంచ వినాశకరమైన హైడ్రోజను ప్రయోగాలపట్ల అమెరికను రాక్షస కృత్యాలపట్ల ప్రపంచ దేశాల ప్రజలకు ఎంతో క్రోధం కలుగుతున్నది. ప్రఖ్యాత విజ్ఞానవేత్త జూలియటుక్యూరీ మార్చి 27 న నొక ప్రకటన చేస్తూ హైడ్రోజను బాంబులను వెంటనే నిషేధించాలని కోరాడు. మార్షల్ దీవులలో జరిగినటువంటి ప్రయోగాలిక ముందు జరగరాదనీ, మహాపరాధకరమైన హైడ్రోజను బాంబులను నిషేధించేందుకు వెంటనే అగ్రరాజ్య సమావేశం అత్యవసరంగా జరగాలని ఆయన విజ్ఞప్తిచేశాడు.

మిత్రరాజ్య సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ మార్చి 29న న్యూఢిల్లీనుంచి ఒక విజ్ఞప్తి కావిస్తూ అణుబాంబుల ఉత్పత్తిని నిలుపుదలచేసి ప్రస్తుత ప్రపంచ వాతావరణాన్ని శాంతిమయంచేయాలని నుడివింది.

అమెరికన్ హైడ్రోజన్ బాంబు ప్రయోగంవలన జపానుప్రజలలో చెప్పలేని క్రోధం కలిగింది. భూకంపమందాలకు గురి అయిన 23 గురు జాలరివారికి నష్టపరిహారం అమెరికా చెల్లించాలని, వెనువెంటనే అణుబాంబులను ప్రమాదకరమైన ఆయుధాలను నిషేధించాలని వారు కోరుతున్నారు. హైడ్రోజన్ ప్రయోగ ఫలితంగా గాయపడ్డ ఒకజపాన్ జాలరి "సోడియం ఎండవలన ఈ ప్రమాదకర ఆయుధాలనునిషేధించాలనిప్రతిపాదిస్తున్నారో మాకిపుడు అవగతమైంది. తిరిగిరాని ప్రపంచ ప్రజానీకంతో కలసి మేము అణ్వస్త్రాల నిషేధానికి పాటుపడతాము" అన్నాడు.

జపానులో

8 లక్షల పద్నాలుగు వేల జపాను కార్మిక సమాఖ్య అణుఅస్త్రాలను నిషేధించాలని, అందుకో ప్రపంచదేశాల ప్రజా [illegible] కావించాలని పిలుపు ప్రకటించింది. జపానులోని శాంతి సంఘాలు తరతర ప్రజాసంఘాలు ఈ బాంబులను నిషేధించాలనే ఆందోళన ప్రారంభించాయి. ఇందుకోసం ప్రజల సంతకాలను సేకరిస్తున్నాయి. కన్సర్వేటివు పార్టీలు, సైతం, తుదకు యోషిడా, లిబరల్ పార్టీకూడా అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించడం పనికిరాదని ప్రకటిస్తున్నాయి.

మూర్ప్రాచ్య దేశాలలోని ప్రజలు యిదేవాంఛను వ్యక్తం చేస్తున్నారు. భారతదేశ ప్రధాని నెహ్రూ మార్చి 29 ఒక ప్రకటనను కావిస్తూ ఆటంబాంబులను వెనువెంటనే నిషేధించాలని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా లేబరు పార్టీ నాయకుడు హెచ్‌వి ఇవాట్ అన్నిదేశాల అణు ఆయుధాలను అదుపులోపెట్టి తీరక తప్పదన్నాడు.

జనీవాసమావేశంలో

ప్రపంచదేశాల ప్రజలను బెదరించి తన ప్రయోజనాలను సాధించాలని అమెరికా ప్రయత్నిస్తోందని, అందుకోసం ముందే తన బల ప్రదర్శనం కావించిందని బర్మా శాంతి సంఘం స్పష్టీకరించింది. ప్రపంచ శాంతికీ ప్రమాదకర ఆయుధాలు ముప్పు తేగలవని అమెరికన్ సామ్రాజ్యవాదుల పథకాలను విఫలం చేయాలని పిలుపు యిచ్చింది.

ఇంగ్లండులో

ఇంగ్లండులోని ప్రజలు ఈ హైడ్రోజనుబాంబు ప్రయోగం పట్ల ఆందోళన చెందుతున్నారు. కాంటర్బరీ ఆర్చిబిషప్ జాన్సన్ అమెరికను దుష్టచర్యలను ఖండిస్తూ క్రైస్తవ మతానుయాయులకు ప్రపంచదేశాల శాంతి కాముక ప్రజలందరికీ యిది వొకసవాలు వంటిదని అమెరికనుల బాంబు ప్రయోగాలను నిరసించాడు.

మార్చి 30 న పార్లమెంటు సమావేశంలో లేబరుపార్టీ నాయకులు అమెరికా హైడ్రోజన్ బాంబుప్రయోగం బ్రిటనుకు ప్రమాదం తేగలదని పేర్కొన్నారు. ఆసాయంకాలమే పార్లమెంటులోని 32 లేబరు పార్టీ సభ్యులు యికముందు యిట్టి ప్రయోగాలు జరగనీయరాదని పేర్కొంటూ వొక విజ్ఞప్తి పత్రాన్ని తమ ప్రభుత్వానికి సమర్పించారు. అమెరికను ప్రాంతంలో కాకుండా వారి అధీనంలోని ఇతర ప్రాంతాలలో అమెరికా హైడ్రోజన్ బాంబును ప్రేల్చి చూడడం లేబరుపార్టీ సభ్యులు గర్హించారు.

ఆస్ట్రేలియాలో

ఆస్ట్రేలియా జాతీయ శాంతి కమిటీ జపాను జాతీయ శాంతి కౌన్సిలుకొక తంతిని పంపుతూ అమెరికా చర్యలను నిరసిస్తూ ప్రమాదానికిగురిఅయిన జపాన్ జాలరులకు సానుభూతిని అందచేసింది. ప్రమాదకరమైన అన్ని ఆయుధాలను వెనువెంటనే నిషేధించాలని యిందుకోసం ప్రపంచ మంతటా జరిగే ఆందోళనలో ఆస్ట్రేలియా ప్రజలు పాల్గొనగలరని శాంతిసంఘం ప్రకటించింది.

పట్టెడు మెతుకులకోసం

చిత్రకారుడు : శ్రీ కె. బ్రహ్మయ్య (మద్రాసు స్కూలాఫ్ ఆర్ట్స్ విద్యార్థి)

ప్రేమచంద్ : గోదాన్

(3 వ పేజీ తరువాయి)

రాలూ ఐవూ ఆనమాలూ లేకుండా పోయినై.

హీరా జవాబు చెప్పలేదు. అట్లాగే యేడుస్తూ నిలబడి పోయాడు.

తమ్ముడిచేయి పట్టుకుని, "యెందుకు నాయనా! అనవసరంగా యేడుస్తావ్? మనిషై పుట్టిం తర్వాత పొరపాటు నేది జరక్కుండా యెట్లా వుంటుంది? జబ్బు పడ్డావా నువ్వు?" అన్నాడు హోరీ గద్గదంగా.

"యేం చెప్ప నన్నయ్యా. నిన్ను చూడనోసుకున్నాను గాబట్టి బతికి బైటపడ్డా. కన్నుమూసినా, తెరిచినా కనబడతా వుంటందా ఆవు. నాకు పిచ్చెత్తిపోయింది. తీసికెళ్ళి ఐదు సంవత్సరాలపాటు పిచ్చాసుపత్రిలో పడేశారు గూడాను. అందుట్లోనించి బైట పడి ఆర్నెల్లయ్యింది. యిప్పటి దాకా అదుక్కు తిని బతికా. యిక్కడికి రావాలంటే ధైర్యం చాల్లేదు. మొఖం చెల్లలేదు. చివరికి మనసొప్పలేదు. గుండె గట్టిచేసుకు నొచ్చేశా చివరికి. నువ్వు నా బిడ్డల్ని..."

మాట మధ్యలోనే ఆపి, "నువ్వూరికనే గాభరాపడి పారిపోయావుగాని, పోలీసాళ్ళ చేతుల్లో పడిరూపాయలు పడేస్తే కేసు దార్లో కేసు పోయేది గాదూ? పిచ్చివాడ!" అన్నాడు హోరీ.

"వెయ్యకాదు, లక్షజన్మలెత్తినా నీ ఋణం తీర్చుకోలే నన్నయ్యా."

"అదేవిట్రా. పరాయోడితో మాట్లాడినట్టు మాట్లాడతావ్!"

హోరీకి అంతులేని ఆనందం కలిగింది. జీవితంలో యెదురైన సంకటాలు, కష్టాలూ, నిరాశా - అన్నీ - కనిపిస్తే అతని కాళ్ళమీద పడ్డట్టుగావుంది. బ్రతుకు కోసం చేసిన పోరాటంలో అతను వోడిపోయాడని యెవరనగలరు? ఈ ఉల్లాసమూ, గర్వమూ, పులకింపూ! ఓడిపోయిన వాళ్లకి భావాలెలా కలుగుతాయి? ఓడిపోయినవాళ్ళు లక్షణాలు కావే యివి! ఈ పరాజయాల్లోనే వుంది విజయం. ముక్క చెక్కలైన ఆయుధాలే అతని విజయ సాక్షులు! హోరీ లోపల్ము విరచుకున్నాడు. అతని ముఖం ఏదో నూతనోత్తేజంతో కళకళలాడింది. హీరా వ్యక్తం చేసిన కృతజ్ఞత అతని జీవితాని కొక సాఫల్యాన్ని చేకూర్చింది. పొలం విరగపండినా యింత ఆనందం కలిగేది కాదతనికి. అతనిమందు రూపాయల రాశి పోసినా, ఇంత ఆనందం కలిగేదికాదు.

క్రిందనుంచీ పైకొకసారి చూచి, "నువ్వుగూడా బాగా చిక్కిపోయావన్నయ్యా" అన్నాడు హీరా.

హోరీ నవ్వాడు. "లేకపోతే నేను బలిసే వయసంట్రా యిదీ? ఋణం లేనాళ్ళూ, మానమర్యాదలుంటేలెక్క లేనాళ్ళూ బలుస్తారు. ఈరోజుల్లో అసలు లావవటంకూడా తప్పేననుకో. వంద మంది బక్కాళ్ళని యేడిపిస్తేనేగాని ఒకడు లావవ్వడు. అందరూ లావైతే - అదీసంతోషం. సరేగాని శేఖరన్నయ్యనిగూడా చూసేవచ్చావా?"

"శేఖరన్నయ్యకి రాత్రే కనబడ్డా. నువ్వంటే, నీమీదకు తిట్టాడు వాళ్ళ నీ దగ్గిరికి తీశావు, వాణ్ణీదగ్గిరికి తీశావు. నీ గౌరవము నీవు దక్కించుకొన్నావు. శేఖరన్నయ్య పొలవూ అదీఅంతా అమ్మేశాడంట మరి యెట్లా కడతేరతాడో యేంసారో."

హోరీ యిద్దాళ్ళేగూడ కూలికి వెళ్ళాడు. కళ్ళంలో బరువుగావుంది. రాత్రి బద్ధకం యింకా తీరలేదు. ఏనా చకపకా పనిచేసుకు పోతున్నాడు.

ఇద్దాళ్ళ పది గంటలకే వడగాలి మొదలుపెట్టింది. మధ్యాహ్నం అయ్యేసరికి నిప్పులు కురుస్తున్నట్లయింది. కంకరరాళ్ళేర్పరచి పల్లకలో పోసుకునివచ్చి బండిలో వేస్తున్నాడు హోరీ. మధ్యాహ్నం అన్నంతి నేవేళ అయ్యేప్పటికి పూర్తిగా అలసిపోయాడు. ఒకటే సాలి. ఇంతసాలి యిదివరకెప్పుడూ రాలేదు. కాలుతీసి కాలెయ్యాలంటేనే కష్టంగావుంది. లోపల్నుండి యేదో అన్నదహించుకు వస్తున్నట్లుంది. కాళ్లూ, చేతులూ, ముఖమూ కడుగుకోకుండానే, అన్నం వైపు గూడా చూడకుండా వళ్ళి చెట్టుక్రింద పైపంచాకట్టి పరచుకుని అట్లాగే వెన్నువాల్చాడు. దాహంతో నొంతెండిపోతోంది. పరగడుపున మంచినీళ్ళు త్రాగటం కూడా మంచిదిగాదు. దాహం తగ్గుతుందేమోనని చూశాడు కాని తగ్గలేదు. నిమిషనిమిషానికీ యెక్కువై పోతూంది: ఇక వుండలేకపోయాడు. ప్రక్కనే ఇంకొక కూలీ బొక్కెనలో నీళ్ళుపెట్టుకుని, భోంచేస్తున్నాడు. హోరీ ప్రక్కకు వత్తిగిలి, చెంబెడు మంచినీళ్లు కంచుకుని గటగటా త్రాగి, మళ్ళీ పండుకున్నాడు కాని యింకా అరగంటలో పెద్దవాంతి వచ్చి; వాంతి చేసుకున్నాడు. ముఖం అంతా నల్లకప్పేసినట్లైయి పోయింది.

"యేం? వంట్లో బాగాలేదా హోరీ అన్నయ్యా" అన్నాడు ప్రక్కనేవున్న కూలీ.

హోరీకి తలంతా గిర్రున తిరిగిపోతున్నట్లనిపించింది. "ఆఁ యేమీ లేదు. బాగానేవున్నా" అన్నాడు హోరీ.

అంటూనే మళ్ళీ యింకో వాంతి చేసుకున్నాడు. హోరీ కాళ్ళూ చేతులూ చల్లబడిపోతున్నవి. హోరీకేమీ అర్థంకాలేదు. అంతా గాభరాగావుంది. ఈ తల తిరగటం దేనిటి? కన్లు చీకట్లుకమ్ముతున్నై. కళ్లుమూసుకుపోతున్నై. గడచిన రోజులన్నీ జరిగినవి జరిగినట్లు, ఒక భయసలేకుండా, ముందువెనకా, వెనకవెనుందూ కలలో కన్పించినట్లు, ఒక సంబంధమూ, ఒక ఆకారమూ లేకుండా, తెరమీద బొమ్మల్లా కన్పిస్తూ మాయమౌతున్నయి. చిన్నప్పుడు గోళీలాడుకున్నట్లూ, తరువాత తల్లివొడిలో పండుకొన్నట్లూ కన్పించింది. ఇంతలోనే గోవర్ వచ్చి, కాళ్ళమీద పడినట్లు కన్పించింది. మళ్ళీ దృశ్యం మారిపోయింది. ధనియా పెళ్లి కూతురిలా సింగారించుకుని అతనికి అన్నం వడ్డిస్తోంది. ఇంతలోనే ఒక ఆవుకన్పించింది, మూడు మూర్తులా కామధేనువులాగా వుంది. ఆ ఆవు. ఆ ఆవుకాళ్లు కట్టేసి, పాలుపితికి మనుమడికి త్రాగించుతున్నాది అని అనుకొంటూండగానే, ఆవు యేదోవొక దేవతా రూపందాల్చి...

"పాడ్డు వాలిపోతాందన్నయ్యా, పనికిద్దాంపద" అన్నాడు ప్రక్కనే వున్న కూలీ.

హోరీకి మాట్లాడలేదు. అతనిస్పృహా లేయేలోకల్లో సంచారం చేసేందుకళ్ళాయో తెలియదు. అతనివళ్లంతా కందిగింజపేస్తే పేలిపోయేట్లు మండిపోతోంది. కాళ్ళూ చేతులూ చల్లబడిపోతూన్నయి. వడదెబ్బతగిలింది.

ఇంటికి కబురుపంపారు. ధనియా పడుతూ లేస్తూ పరుగెత్తుకుంటూ వచ్చింది. శేఖర్, హీరాడోలీకట్టి, భుజాల మీదేసుకుని ఆవిడ వెకకవస్తున్నారు.

ధనియా వచ్చి, హోరీ వంటిమీద చెయ్యివేసింది. ఆవిడ గుండె ఆగిపోయినట్లయింది.

"ఎట్లావుంది?" అడిగింది దుఃఖిస్తూ.

హోరీ కళ్లుతెరచి, నిలువుకళ్లేసి, "వచ్చావా బాబూ, గోవర్! అవునికొనుక్కొచ్చారా అబ్బాయి పాలకని. చూశావా? అదుగో యెదురుగుండానే కట్టేశా. చూడు!" అన్నాడు.

చావు యెట్లా వుంటుందో ధనియకు బాగా తెలుసు. చావు ఒక్కొక్కసారి, అడుగులు మెల్లమెల్లగా వేసుకుంటూ, పిల్లిలావస్తుంది. ఒక్కొక్కసారి పెనుతుఫానులా, భూమి దద్దరిల్లేటు గర్జిస్తూ వస్తుంది. ఆవిడ చూస్తుండగానే అన్న చనిపోయింది, మామ చనిపోయాడు. పుట్టిన యిద్దరు బిడ్డలూ పోయారు. ఊళ్ళో చనిపోయిన వాళ్ళ సంగతిచెప్పే అవసరమేలేదు. కాళ్ళక్రింది యిసుక కరిగి పోతూన్నట్లుంది. ఏనా కాదు! ఇప్పుడు ఏకికి తనాన్ని దగ్గరికి రానీకూడదు: ధైర్యంగా వుండాలి. ఇదంతా 'వుత్తుత్త' భయం. యేమీలేదు. కాస్త వడతగిలింది. వడదెబ్బకొట్టింది. అంతే మరేమీలేదు. అంటుకునే స్వభావాన్ని పడిగోయాడు.

పాల్లివచ్చి కన్నీటిని ఆపుకుంటూ, "యిగో, నిన్నే యిటుచూడు నన్ను చూశావా నేనే. అవమలు పట్టలేవూ నన్ను." అన్నది.

హోరీకి స్పృహ వచ్చింది మృత్యు దేవత దగ్గర కొచ్చింది. నిప్పు గప్పున మండే నిమిషం దగ్గర కొచ్చింది: అంచేత పొగకన్పించటంలేదు. ధనియా కేసి దీనంగా చూశాడు హోరీ. రెండు కళ్ళ నుంచి రెండు కన్నీటి చుక్కలు రాలి, క్రింద పడినై. "నా తప్పులన్ని మన్నించు ధనియా! యిక నేనెళ్ళిపోతున్నా. బ్రతికుండగా ఆవునికొనుక్కోలేక పోయాను. కాస్తో కూస్తో డబ్బుంటే అదంతా నాకర్మకాండ పూర్తి చెయ్యటానికే సరిపోతుంది. యేడవబాకు ధనియా. యేడిచేం లాభం? యింకెతకాలం బతికించుకోగలవు నన్ను. నేను బతికుండిమాత్రం నేం లాభంలే. చచ్చిపోనీ" అన్నాడు క్షీణస్వరంతో.

మళ్ళీ అతనికళ్ళు మూతలు పడిపోయినై. ఇంతలోనే శేఖర్, హీరాలు డోలీ మోసుకుని వచ్చారు. హోరీని లేపి, డోలీలో వేసుకుని పూరి ముఖం పట్టారు.

ఈవార్త వుళ్ళో గాలిలా ప్రాకిపోయింది. ఊరంతా ప్రోగయ్యింది. హోరీ మంచం మీద పండుకుని యిదంతా చూస్తున్నాడో లేదో, ఈ గొడవంతా అతనికి తెలుస్తూంటేనో లేనో చెప్పడం కష్టమే. కాని అతను మాట్లాడగలస్థితిలోమాత్రం లేదు. వారి కళ్ల వెంట నీళ్లధారగట్టి కారుతున్నయ్. ఈ మోహబంధనాల్ని త్రెంచుకోవడం అంటే మాటలుగాదు. తానుచేయాల్ని అనుకుని చేయలేకపోతే అదంతా మోహంక్రిందనే లెఖ్ఖ. నిర్వహించినకష్ట వ్యాపారంటేనూ, నిభాయించిన పనులంటేనూ ఇంకా మోహం ఎందుకుంటుంది? మనం సహాయం చెయ్యలేక వదలివేసే అనాథులంటేనూ, మనం పూర్తిచేసుకోలేని కోరికలంటేనూ మనకుండే మమత పేరేగదా మోహం అంటే.

ధనియాకూకు అంతా తెలుసు. ఎంత తెలిసినా, ఆశ మాత్రం వదలలేదు. కళ్ళింట నీళ్లు ధారగట్టి కారుతున్నాయి యంత్రంలా పూరికే అటూ యిటూ పరుగెత్తుతుంది. హోరీ శరీరమంతటా పసుపుపూస్తోంది. ఇంకేం చేస్తుంది మరి? చేతిలో కానీ డబ్బులేదు. లేక పోతే డాక్టరుకు కబురుపెట్టి పిలిపించు కునేదే.

"యిట్లా మరీ యింత యిదైపోతే యెట్లా వదినా. గుండె రాయి చేసుకోవాలి. ఇక అన్నయ్య దక్కేటట్టు లేదు. గోదానం చేయించే సెయ్యి" అన్నాడు హీరా యేడుస్తూ.

ఈమాటలు వింటూంటే ధనియాకు చీకాకు వేసింది. గుండె రాయి చేసుకున్నది చాలదూ? ఇంకెంత రాయి చేసుకోవాలి. తనభర్తంటే యెంత ప్రేమ వుందో యెట్లాచెపుతుంది వీళ్ళకి? జీవిత కాలం అంతా ఒకళ్ళనొకళ్లు సమ్ముకుని వున్నారే, యీవాడతను చనిపోతుంటే కళ్లింట నీరు కారుస్తూ, ముక్కు చీనేస్తూ, యేడుస్తూ కూర్చుంటే సరిపోతుందా?

"అంతేమరి యింకేవుంది. గోదానం చేయం చెయ్యి." అన్నారు అందరూనూ.

బొమ్మలాటేచి యింట్లో కెళ్ళి యివ్వాళ్ళే నూలమ్మితే వచ్చినరూపాయి పావలా పుచ్చుకుని వచ్చి చల్లగా యుగంలావున్న భర్త చేతిలోపెట్టి, శాస్త్రివంకచూచి, "శాస్త్రులుగారూ! యింటో ఆవూలేదు; ఒక్కగా నొక్క బిడ్డ నా గోవరూలేడు. యిదు గో రూపాయి పావలావుంది యింట్లో. ఇదే యీయన గోదానం."

అంటూనే నిలుచున్నది నిలుచున్నట్లు కుప్పలా కూలి పోయింది ధనియా.

(సమాప్తం)

రెండు తత్వ శాస్త్రగ్రంథాల సమీక్ష

(4 వ పేజీ తరువాయి)

గారు విఫలులయ్యారు, కాంట్ భావవాదంపట్ల రచయితకుగల పక్షపాతమే ఈలిక్కులకన్నిటికి మూలం. వున్నది వున్నట్లు తేటతెలుగులో చెపితే కాంట్ భావవాదంపని పాఠకులు తెలుసుకోగలడు. కాని రచయిత ఇనుప గుగ్గిళ్ళులాంటి వాక్యాలు వాడారు, ముచ్చుకు రెండు-"ఆస్వాదన ప్రతీతి, శాస్త్రప్రతీతికంటె విలక్షణం,"

"విస్తృతా విషయంలో సుఖధర్మ జ్ఞానాలు, శాస్త్రజ్ఞానస దృశాలే."

కళ్ళ, కళ్ళకోసమే అన్న సిద్ధాంతాన్ని కాంట్ సమర్థించాడు. ఇక కృష్ణారావు గారికి అంతకంటె కావలసిందేముంది! ఈ వాదాన్ని మరింత సమర్థిస్తూ, వివరిస్తూ ఒక అధ్యాయమే వ్రాసిపెట్టారు.

కాంట్ భావవాదంలోని అవకతవకలను బట్టబయలుచేయటానికి కాంట్ స్వయంగా ఇచ్చిన ఈఉదహరణచాలు.

"ఆత్మహత్య చేసుకోవటం తప్పు. ఎందువల్లనంటే, అందరూ ఆత్మహత్య చేసుకుంటే ఇక ఆత్మహత్య జేసుకునేందుకు ఎవరూ మిగలరు."

"అప్పు తీసుకున్నవాడు బాకీని తీర్చాలి. బాకీని తీర్చకపోతే, తిరిగి అతనికి అప్పు ఎవరిస్తారు? కనుక బాకీలను ఎగవేయటం తప్పు."

కాంట్ తత్వశాస్త్రం, ఆచరణలో పై విధమైన నీతి సూత్రాలలోకి దిగింది. ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితులు, అప్పు తీసుకొని ఎగవేసే పరిస్థితులు సమాజంలో ఎందుకు ఏర్పడుతున్నవి- అనే ప్రశ్న వేసుకుంటే పాని కి నిజమైన సమాధానం దొరుకుతుంది. సామాన్య వ్యక్తికి ఎవరికైనా ఈప్రశ్న వస్తుంది. కాని భావవాదంలో మునుకుపోయిన కాంట్ కుగాని, వ్యాఖ్యాత కృష్ణారావు గారికిగాని ఈ ప్రశ్న ఉదయించదు. అదే వారి గొప్పతనం.

ప్రకృతి - గతితర్కము

ఫ్రెడరిక్ ఎంగిల్స్

అనువాదం :

మహీధర జగన్మోహనరావు

విశ్వసాహిత్యమాల, రాజమండ్రి

వెల : 10 అణాలు.

గతితార్కికసూత్రాలు మార్క్సిస్టు ప్రపంచ దృక్పథానికి పునాది. ఈసూత్రాలు, సామాజిక శాస్త్రాలలో మాత్రమేగాక, ప్రకృతి శాస్త్రాలలో కూడా అంతర్భాగంగా ఉన్నవి. ఈ విషయాన్ని నిరూపిస్తూ ఎంగెల్స్ (Dialectics ofnature) ప్రకృతి యొక్క గతితర్కం అనే ఉద్గ్రంథాన్ని రచించాడు. ఈ పుస్తకం ఇంతవరకూ తెలుగులోకి అనువదించబడలేదు. ఆ పుస్తకానికి ఎంగెల్స్ వ్రాసిన సుదీర్ఘమైన పీఠికను "ప్రకృతి - గతితర్కము" అనుపేరుతో జగన్మోహన రావుగారు అనువదించారు.

19 వ శతాబ్దపు ఆఖరు భాగంలో యూరపులో అన్ని రంగాలలోను నూతన సిద్ధాంతాలు రలయెత్త సాగినవి. కాథలిక్ మతగురువైన పోప్ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జర్మనీలో మార్టిన్ లూథర్ ప్రారంభించిన ప్రొటెస్టంటు మతము ఈ నవజీవన ఉద్యమానికి పునాది ప్రకృతి రహస్యాలకు సంబంధించిన మౌఢ విశ్వాసాలన్నీ ఒక్కొక్కటే పటాపంచలు కాసాగినవి. భూగోళశాస్త్రం, పదార్థ విజ్ఞాన శాస్త్రం మొదలైన అన్నిటిలోను స్వతంత్ర పరిశీలన ప్రారంభమైంది. ఈ స్వతంత్ర పరిశీలనకు అప్పుడప్పుడే తల ఎత్తుతున్న బూర్జువా వర్గం ప్రోత్సాహం మిచ్చింది. తాత్విక భావవాదంపై తిరుగుబాటుగా యాంత్రిక భౌతిక వాదము తలఎత్తింది.

ప్రపంచము ప్రకృతివాస్తవమైన పని, ప్రకృతిలోని ప్రతి చిన్న విషయాన్ని వివరించటానికి 'దేవుడు' దిగిరా నక్కరలేదని, కార్యకారణ సూత్రాల ద్వారా, ప్రకృతి విజ్ఞాన శాస్త్రాల సహాయంతో అనేక విషయాలను మానవుడు గ్రహించగలడని యాంత్రిక భౌతికవాదం నిరూపించింది.

విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి 16, 17, 18 శతాబ్దాలలో అతివేగంగా సాగింది. కొపర్నికస్, కెప్లర్, న్యూటన్, హార్వే, డార్విన్ మొదలైన వారి సిద్ధాంతాలు యాంత్రిక భౌతికవాద పునాదులను కదలించివేశాయి. ప్రకృతిలోని మార్పులు కేవలం చక్రీత దర్వణంగా మాత్రమే సాగవని, ప్రాటెస్టాంటు మొదలు మానవుని వరకు ప్రతీది పుట్టి, పెరిగి, నశించి, తిరిగి నూతన రూపాలను ధరిస్తూ ఉంటుందని పై శాస్త్రజ్ఞుల పరిశోధనలు బుజువు చేశాయి. ఈ గుణజాలాల పునాదిపైననే గతితార్కిక భౌతికవాద సిద్ధాంతాన్ని మార్క్స్ ఎంగెల్సులు నిర్మించారు.

సుదీర్ఘమైన ఈ చరిత్రంతా ఏంగెల్సు ఈ గ్రంథంలో వివరించాడు. ఒక్కొక్క శాస్త్ర పరిశోధన, ఆ పరిశోధన తత్వశాస్త్రంపై కలిగించిన ప్రభావం, తిరిగి ఈ తాత్వికదృక్పథం శాస్త్ర పరిశీలనకు కలిగించిన ప్రోత్సాహము - ఈ వరుస క్రమంతా ఈ గ్రంథంలో వివరించ బడ్డది.

అనువాదాన్ని గురించి రెండుమాటలు చెప్పాలి. విషయం చాల కఠినం. ఎంగెల్సు రచనకూడా జటిలమైనది. అనువాదకుడు ఈ రెంటిని అధిగమించి తేటతెలుగులో రచించాలి. ఈ విషయంలో జగన్మోహన్ గారు విఫలులైనారు.

ఇంతకంటె మరొక తీవ్రమైన తప్పిదాన్ని కూడా అనువాదకులు చేశారు. ఎంగెల్సు వెలువరించిన తాత్విక భావాలకు అనుగుణ్యమైన ఉదాహరణలకు భారతీయ తత్వశాస్త్రంనుండి ఇవ్వటానికి అనువాదకులు పూనుకున్నారు. ప్రాచీన భారతీయ తత్వ శాస్త్రంలో గతితార్కిక దృక్పథ చిహ్నాలు అక్కడక్కడ వెదజల్లబడివున్నవనే విషయం నిస్సందేహం. కాని అనువాదకులు ఇచ్చిన ఉదాహరణలు ఒకటిరెండు మినహా మిగతావన్నీ తప్పులని చెప్పక తప్పదు.

"మానవ చరిత్రలో యింకా యిప్పటివరకూ అరుదు ఊహించిఉండని ఫలితాలే అధికంగా ఉంటున్నాయి" ఇది ఎంగెల్సువాక్యం. ప్రకృతి రహస్యాలను, సమాజసూత్రాలను మానవుడు ఇంకా తన అధీనంలోకి తెచ్చుకోలేదు అన్న వాస్తవిక సత్యాన్ని పై వాక్యాలలో ఎంగెల్సు వివరించారు.

పై భావానికి వకలుగా, "కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన" అన్న గీతావాక్యాన్ని అనువాదకులు ఉదహరించారు. పనిచేయటము వరంతు, నీపని మట్ల ఎట్టిఫలము కలుగుతుందా అని నీవు ఆలోచించవద్దు"అని శ్రీకృష్ణుడు అర్జునికి బోధించిన సందర్భంఅది.

తమ కుళ్ళంగ్యాలను నిర్వర్తించటమే మానవుల విధి. ఫలితాలను గురించి ఆలోచించరాదు. క్షత్రియుడైనవాడు యుద్ధంలో ఎదిరి పక్షాన్ని నాశనం చేయాలి. ఎదిరి పక్షంవాడు తన బంధువా! ఈ యుద్ధం ధర్మయుద్ధమా అన్న మీమాంస అతనికి తగదు - ఇది పై వాక్యం యొక్క సారాంశం, సందర్భం.

మన దేశంలో, భావవాద తత్వశాస్త్రానికి కర్మవాదం పునాది. కర్మవాదానికి భగవద్గీత ప్రమాణగ్రంథం. సూత్రప్రాయంగా కర్మవాదాన్ని వివరించే సూక్తులలో, పై ఉదాహరణ ఒకటి. ఇలాంటి వాక్యంలో, "గతితార్కిక భౌతికవాద దృక్పథం" ఉన్నదని ఉదహరించటం సాహసం.

మరొక ఉదాహరణ. ఇతను పూర్వము జరిగిన మార్పు, పరిణామం, తిరిగి అదేవిధంగా జరుగుతూ ఉంటుందన్న యాంత్రిక భౌతికవాదుల దృక్పథాన్ని ఎంగెల్సు ఒక సందర్భంలో వివరించాడు. "భూతా యథా పూర్వమకల్పయత్" (బహ్మ, ఈ ప్రపంచాన్ని, పూర్వపు నమూనాలోనే తిరిగి సృష్టించాడు.)-అన్న వాక్యం పై భావానికనుగుణ్యంగాఉన్నదని అనువాదకులు వివరించారు. యాంత్రిక భౌతిక వాద ధోరణి భారతీయ తత్వశాస్త్రంలో కూడా ఉన్నదని అనువాదకుల అభిప్రాయమైనట్లు స్పష్టమౌతున్నది.

పై పోటికకూడా పూర్తిగా తప్పు. 16, 17, 18 వ శతాబ్దాలలో యూరపులో యంత్ర నాగరికత వ్యాపించింది. ఆ నాగరికత ప్రభావంవల్ల యాంత్రిక భౌతికవాదం తలఎత్తింది. భారత దేశములో ఇలాంటి తత్వశాస్త్రం ప్రాచీన కాలంలో లేదు. యంత్ర నాగరికతతో మనదేశానికి 200 సంవత్సరాలనుండే సంబంధం ఏర్పడ్డది.

అనువాదకులు పైన ఇచ్చిన 'భూతా యథా పూర్వమ కల్పయత్' అన్న వాక్యంలో యథాపూర్వం అనేమాట ద్వారా యాంత్రిక దృక్పథంస్ఫురిస్తున్నమాట నిజమే. కాని భౌతికవాదము ఎక్కడ ఉంది? పైగా దేవుడు సృష్టించాడన్న భావవాదమే ఉందికదా?

ప్రాచీన భారతదేశంలో భౌతిక వాద ధోరణులు లేకపోలేదు. కపిలుడు, కణాదుడు, చార్వాకుడు, ఇత్యాదులందరూ ప్రాచీన భౌతికవాదులు కాని యాంత్రికభౌతికవాదులుకారు. యాంత్రిక దృక్పథం వేరు. భౌతికవాదం వేరు. ఈ రెండూ కలిస్తేనే యాంత్రిక భౌతికవాదం ఏర్పడుతుంది. యాంత్రిక భౌతికవాదం వేరు, ప్రాచీన భౌతికవాదం వేరు. వీటిని కలిపి పులగం చేయటంలో అనువాదకులు ఘోరమైన పొరపాటు చేశారు.

— బలరామమూర్తి

ఇటలీలో అభ్యుదయ చిత్ర నిర్మాణం

ఫిలిం పరిశ్రమపై ఆధిపత్యానికి అమెరికా ప్రయత్నం

1946 నుండి ఇటలీ చలనచిత్రాలు అనేక దేశాల్లోని వెండి తెరలమీద విజయవంతంగా ప్రదర్శించ బడుతూ వచ్చాయి. నాజీ ఆక్రమణలోని భయంకరదినాల్ని గురించి కళ్లకుగట్టినట్లుచూపే 'రోము, బహిరంగనగరం'(రోమ్, ఓపెన్ సిటీ), ధనిక భూస్వాములు, క్రూర మఫియా నిరంకుశత్వంగా రైతులెలా కాలరాచిందీ, వాళ్ళనిపాద జీవితాల్ని చూపించే 'సిసిలీఆకాశంకింద' (అండర్ సిసిలియన్ స్కైస్), 'సైకిల్ దొంగలు' (బైసికిల్ తీవ్స్), 'రోడ్లమీదస్వప్నాలు (డ్రీమ్స్ ఆన్ ది రోడ్స్), దుర్భరమైన నిరుద్యోగాన్నీ, దారిద్ర్యాన్నీ గురించి విషాదంగా చెప్పే మలహోగా గోడలు (దివాల్స్ ఆఫ్ మలహోగా), అన్న చిత్రాన్ని సోవియట్ సినిమా ప్రేక్షకులు చూసి ముగ్ధులై వాళ్ళ శిల్ప నైపుణ్యాన్ని ఎంతగానో కొనియాడారు. ఎంతో ఆదరంపొందిన ఇటలీ సంగీత చిత్రాలు కూడా చెప్పుకోదగ్గవి ఎన్నో వున్నాయి. గయో పెస్సీ - డి - శాంటిస్, వుట్టోరియో - డిసికా, లూసినో, విస్కాంటి, పిసిట్రో - జెర్మీలాంటి ఇటలీ ప్రముఖ చిత్రదర్శకుల పేర్లు సోవియట్ యూనియన్‌లో సుపరిచితాలే గాక, మాసిమో - గిరోట్టి, అన్నా, - మాగ్నానీ, రాఫ్ - వెల్లోనే, గినా - లొల్లాబ్రిగిడా లాంటి నటకుల నటనా కౌశలానికి కూడా అక్కడ ఎంతో విలువుంది.

ఇటలీ - రష్యా మిత్రమండలి జరిపిన వెలరోజుల వుత్సవాల్లో ఏర్పాటు చేయబడిన ఇటలీ తన నూత్న చిత్ర కళాకృతుల్ని అనేకం యిటీవల సోవియట్ యూనియన్‌లో ప్రదర్శించటమేగాక ఇటలీ కళాకారుల ప్రతినిధివర్గం ఒకటి సోవియట్ రష్యాని గూడా సందర్శించింది. 'ఆలివ్ వృక్షాల క్రింద శాంతిలేదు' (నోపీస్ అండర్ ఆలివ్స్) అన్న డి-శాంటిస్ చిత్రం సోవియట్ చిత్ర ప్రదర్శన శాలల్లో విజయవంతంగా ప్రదర్శింపబడ్డది.

